కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : బుధవారం, 15 మే 2024
సంపుటి: 14, సంచిక: 40, పేజీలు 6, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద...
# మూడంచెల భద్రత
ఇవిఎంలను చేర్చి సీలు వేసిన అధికారులు



02

## కవిత కస్టడీ పొడిగింపు



02

## కాంగ్రెస్ 13 స్థానాల్లో
# గెలుస్తుంది

**రాజకీయం ముగిసింది ఇక పాలనపై దృష్టి**

**కంటోన్మెంట్‌లో 20 వేల మెజారిటీ సాధిస్తున్నాం**

**బిజెపికి 210 సీట్లు కూడా దాటబోవు**

**మీడియా సమావేశంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి**



*హైదరాబాద్ మే 14(నిఘా న్యూస్): లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 13 ఎంపీ సీట్లు వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ముగిశాయని, ఇక తన దృష్టి అంతా పరిపాలన పైనే అని తెలిపారు. బీఆర్ఎస్ ఎలక్షన్ ఎలా చేసిందనే దానిని బట్టి రిజల్ట్ ఉంటుందని చెప్పుకొచ్చారు. మంగళవారం విలేకరులతో చిట్‌చాట్ చేశారు. ఎవరి ఓట్లు నేతలు తీసుకుంటే ఎలక్షన్ అంచనా వేయొచ్చని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ 20 వేల మెజార్టీతో గెలుస్తుందని*

మిగతా2లో..



# మోడీ ఆస్తులు...
# మూడు కోట్లు

## సొంత ఇల్లు కారు లేని మోడీ

### కాశీలోని దశాశ్వమేధ ఘాట్ వద్ద పూజలు

**వారణాసి లోక్ సభ నుండి మోడీ నామినేషన్.. వరుసగా మూడోసారి ఇక్కడినుండే పోటీ**

**జూన్ ఒకటిన ఈ స్థానానికి పోలింగ్ జరగనుంది**

**ప్రధాని మోడీపై కాంగ్రెస్ యూపీ రాష్ట్ర అధ్యక్షులు అజయ్‌రాయ్ పోటీ**

**కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, అమిత్ షా, సీఎం యోగి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హాజరు**





**వారణాసి,మే 14(నిఘా న్యూస్):** సార్వత్రిక ఎన్నికల పోరులో భాగంగా ప్రధాని మోదీ మంగళవారం తన సిటింగ్ నియోజకవర్గం వారణాసి నుంచి నామినేషన్ వేశారు. కీలక ఎన్డీఏ నేతలు వెంటరాగా ఉదయం జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ స్థానం నుంచి ప్రధాని వరుసగా మూడోసారి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. నామినేషన్ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తదితరులు మోదీ వెంట రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చారు. దీనికి ముందు కాశీలోని దశాశ్వమేధ ఘాట్ వద్ద ప్రధాని పూజలు నిర్వహించారు. అక్కడే క్రూజ్ షిప్‌లో పర్యటించారు. కాలభైరవ ఆలయంలో పూజల్లో పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం యోగితో కలిసి మోదీ ఆరు కిలోమీటర్ల మేర భారీ రోడ్‌షో నిర్వహించిన సంగతి తెలిసిందే. అనంతరం కాశీ విశ్వనాథుడి ఆలయంలో పూజలు చేశారు. రాత్రి ఇక్కడే బస చేశారు. నామినేషన్ నిమిత్తం మోదీ పర్యటన ఏర్పాట్లను హోంశాఖ మంత్రి అమిత్‌షా, సీఎం యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షించారు. ఆ పార్టీ సీనియర్ నేత సునీల్ బన్సల్ చాలా రోజుల నుంచి వారణాసిలో ఉండి పనులను చక్కబెట్టారు. ఇక, మంగళవారం ఉదయం మోదీ 'ఎక్స్' వేదికగా ఒక ఎమోషనల్ వీడియోను షేర్ చేశారు. కాశీతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఏడో విడతలో జూన్ ఒకటిన ఈ స్థానానికి పోలింగ్ జరగనుండగా.. నామినేషన్ దాఖలు

మిగతా2లో..

## ఎమ్మెల్సీ బరిలో ...
# 52 మంది అభ్యర్థులు

**ఈనెల 27న పోలింగ్, జూన్ 5న కౌంటింగ్**

**పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడంతో ఎన్నిక అనివార్యమైంది**




*వరంగల్ మే14(నిఘా న్యూస్): వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో 52 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు 63 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయగా, 11 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారం ముగియడంతో*

మిగతా2లో..

## రిలాక్స్ మోడ్‌లోకి జగన్

**విదేశాలకు వెళ్లేందుకు కోర్టు అనుమతి**

**మే17 నుండి జూన్ ఒకటి వరకు**

**కుటుంబ సమేతంగా లండన్‌కు వెళ్లనున్న జగన్**




**హైదరాబాద్ మే 14(నిఘా న్యూస్):** ఏపీ సీఎం వైఎస్ జగన్ కు సీబీఐ కోర్టులో ఊరట లభించింది. జగన్ విదేశీ పర్యటనకు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. మే17 నుండి జూన్ 1 వరకు తన కుటుంబ సమేతంగా కలిసి లండన్‌కు వెళ్లనున్నారు జగన్. ఏపీలో ఎన్నికలు ముగిశాయి. ప్రచారంలో బిజీబిజీగా

మిగతా2లో..

## ఐదు నెలల్లో... కాంగ్రెస్
# చిల్లర మల్లర పనులు

**ఇండియా,ఎన్డీఏ కూటమిలకు షాక్**

**ప్రాంతీయ పార్టీలదే హవా**

**బిఆర్ఎస్, వైకాపాలు కీలక భూమిక పోషిస్తాయి**

**మీడియా సమావేశంలో కేటీఆర్**



**సిరిసిల్ల మే14 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా కొనసాగించబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలకు స్పష్టమైన మెజార్టీ వచ్చే పరిస్థితి లేదని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా

మిగతా2లో..



## టీడీపీ వైసీపీ శ్రేణుల రాళ్ల దాడులు

**తాడిపత్రిలో ఉద్రిక్తత టియర్ గ్యాస్ ప్రయోగం**

*తాడిపత్రి,మే 14(నిఘా న్యూస్): తాడిపత్రిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ, వైసీపీ శ్రేణులు రాళ్ల దాడులు చేసుకోగా సిఐ మురళీకష్ణ తలకి గాయాలయ్యాయి. సోమవారం టీడీపీ నేత సూర్యముని ఇంటిపై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం పీఎస్ వద్ద జేసీ ప్రభాకర్ ధర్నాకు దిగారు. తర్వాత ఆయన పెద్దారెడ్డి ఇంటి వైపు కార్యకర్తలతో వెళ్తుండగా వైసీపీ శ్రేణులు అక్కడికి చేరుకోవడంతో ఉద్రికత చోటు చేసుకుంది. ఈ క్రమంలో టీడీపీ, వైసీపీ శ్రేణులు రాళ్ల దాడులు చేసుకున్నారు. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. అయితే పోలింగ్ సమయంలో వైసీపీ పలు అల్లర్లు, అరాచకాలు సృష్టించింది. పలు జిల్లాల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై*

మిగతా2లో..

## కాంట్రాక్టర్ల బిల్లులు
# నిలిపి వేయండి


**వైసిపి సొంత ప్రయోజనాల కోసం బిల్లుల చెల్లింపులు**

**గవర్నర్ నజీర్‌కు చంద్రబాబు లేఖ**



**అమరావతి మే 14(నిఘా న్యూస్):** అపధర్మ వైసీపీ ప్రభుత్వం చివరి నిమిషంలో తన సొంత కాంట్రాక్టర్లకు నిబంధనలకు విరుద్ధంగా బిల్లులను విడుదల చేసేందుకు సిద్ధమైందని ఈ బిల్లులను తక్షణమే నిలిపి వేయాలని,ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి

మిగతా2లో..



## ముంబైలో హోర్డింగ్ కూలి
# 14 మంది మృతి

**40 అడుగులకు బదులు 120 అడుగుల హోర్డింగ్ ఏర్పాటు**

**సమీపంలోని చెట్లకు విషం ఇచ్చి చంపేసినట్లు వెల్లడి**

**కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**



*ముంబై మే 14 (నిఘా న్యూస్): దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని ఘట్కోపర్ ప్రాంతంలో సోమవారం ఘోర ప్రమాదం జరిగింది. భారీ తుఫాను కారణంగా పెట్రోల్ పంపు దగ్గర హోర్డింగ్ కూలి 14 మంది మరణించారు. 74 మంది తీవ్రంగా గాయపడ్డారు. 44 మంది*

మిగతా2లో..

## తెలంగాణలో... మూడు రోజుల
# తేలికపాటు వర్షాలు

**పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఆవర్తనం**



*హైదరాబాద్ మే 14(నిఘా న్యూస్): తెలంగాణలో రాగల మూడు రోజులపాటు కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం, బుధవారం కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి*

మిగతా2లో..

## కవిత కస్టడీ పొడిగింపు

**న్యూఢిల్లీ,మే14(నిఘా న్యూస్):** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ ఆశించిన బీఆర్ఎస్ కవితకు మరోసారి నిరాశే ఎదురైంది. ఆమె బెయిల్ ఇవ్వని కోర్టు కస్టడీని మాత్రం పొడగించింది. మంగళవారంతో జుడీషియల్ కస్టడీ ముగిసినప్పటికీ మే 20 వ తేదీ వరకు పొడగిస్తూ ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం కీలక విచారణ జరిగింది. కవితకు మరో 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ పొడగించాలని కోర్టును ఈడీ కోరింది. 8 వేల పేజీలతో సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేశామని ఈడీ తెలిపింది. దీంతో జుడీషియల్ కస్టడీని పొడగిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్ పరిగణనలోకి తీసుకునే అంశంపై మే 20 న విచారణ జరుపుతామని రౌస్ అవెన్యూ కోర్టు పేర్కొంది.

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద... మూడంచెల భద్రత




**హైదరాబాద్ మే14(నిఘా న్యూస్):** తెలంగాణ వ్యాప్తంగా ఇవిఎలంను ఆయా కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూములకు చేర్చారు. భద్రతా బలగాల సమక్షంలో వీటిని ఆయా కేంద్రాలకు చేర్చారు. సిసి కెమరాలను ఇప్పటికే అమర్చారు. స్ట్రాంగ్ రూమ్స్ వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈవీఎం, వీవీ ప్యాట్ల స్ట్రాంగ్ రూమ్ వద్ద కేంద్ర బలగాలు మోహరించారు. ఆయా స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్స్ వద్ద రౌండ్ ది క్లాక్ సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. అలాగే స్ట్రాంగ్ రూముల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కేంద్ర, రాష్ట్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేశారు. అగ్నిమాపక సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచారు.

కాగా.. రాష్ట్ర వ్యాప్తంగా లోక్‌సభ పోలింగ్ పక్రియ ముగిసింది. నిన్న ఉదయం 7 గంటల పోలింగ్ మొదలవగా సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. కొన్ని చోట్ల సరైన సమయానికే పోలింగ్ ముగియగా.. మరికొన్ని పోలింగ్ బూత్‌ల వద్ద మాత్రం రాత్రి 11 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. 6 గంటల లోపు క్యూలో నిల్చున్న ఓటర్లకు నిర్ణీత సమయం ముగిసిన తర్వాత కూడా కూడా ఓటు వేసే అవకాశం కల్పించారు. దీంతో పలు ప్రాంతాల్లో రాత్రి 11 గంటల వరకు పోలింగ్ పక్రియ జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 64.74శాతం పోలింగ్ నమోదు అయ్యింది.

## కాంట్రాక్టర్ల బిల్లులు నిలిపి వేయండి

(మొదటిపేజీ తరువాయి)

నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఓ లేఖ రాశారు. లేఖలో చంద్రబాబు బిల్లుల వివరాలు తెలిపారు. లబ్దిదారులకు చెందాల్సిన నిధులను జగన్ సొంత కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్నారని లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సొంత కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేసేందుకు సిద్ధమైంది. నిబంధనలకు విరుద్ధంగా ఈ బిల్లుల విడుదల జరగబోతోంది. కొద్దిరోజుల క్రితం ఎన్నికల కోడ్ ప్రకటనకు ముందు బినావిరీ కాంట్రాక్టర్లకు, పెద్ద ఎత్తున కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేశారు. ఎన్నికల కోడ్‌కు నెలల ముందు డీబీటీ పథకాలకు ముఖ్యమంత్రి అధికారికంగా బటన్ నొక్కినా గడువులోపు లబ్దిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. ఎన్నికల కోడ్‌కు ముందే బటన్ నొక్కిన పథకాలకు సంబంధించిన నిధులు ఎందుకు జమకాలేదో చెప్పాలని కూడా కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

అప్పులపైనే ఆధారపడి రోజువారీ రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందన్న విషయం తెలిసిందే. ప్రభుత్వ నిర్వహణ కోసం భారత రిజర్వ్ బ్యాంకు, బ్యాంకుల నుంచి తరచూ ఓవర్ డ్రాఫ్ట్‌కు వెళ్లింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, పీఎఫ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటి వాటిని కూడా చెల్లించకుండా ప్రభుత్వం బకాయిలు పెట్టింది. ఆరోగ్య శ్రీకి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించక పోవడంతో సేవలు నిలిపేస్తామని ఆస్పత్రి యాజమాన్యాలు చెబుతున్నాయి. ఫైనాన్స్ కమిషన్ ద్వారా పంచాయతీ రాజ్‌కు చెందాల్సిన నిధులను సైతం ప్రభుత్వం దారి మళ్లించింది. రుణాలు కింద తెచ్చిన రూ.4 వేల కోట్లు, బాండ్ల ద్వారా రూ.7000 కోట్లు ప్రభుత్వం సవిరీకరించింది. ఈ నిధులన్నీ ప్రభుత్వం ఉద్యోగులకు, పంచాయతీలకు, ఆరోగ్య శ్రీ కింద ఆస్పత్రులకు చెల్లించకుండా అనుకూల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు ప్రయత్నం చేస్తోంది. రాజకీయ స్వార్థం కోసం చేసే ఇలాంటి పనులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉంది. ప్రభుత్వ కుటిల యత్నాలను వెంటనే అరికట్టేందుకు సీఎం జగన్ బినావిరీ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా విరీరు ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని గవర్నర్‌ను చంద్రబాబు కోరారు.

లబ్దిదారులకు మేలు చేసే డీబీపీ పథకాలకు నిధులు చెల్లించేలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించాలి. ఏపీ గవర్నర్‌కు రాసిన లేఖను కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక ముఖ్య కార్యదర్శికి కూడా చంద్రబాబు నాయుడు జత చేశారు.

## టీడీపీ వైసీపీ శ్రేణుల రాళ్ల దాడులు

(మొదటిపేజీ తరువాయి)

వైసీపీ మూకలు పెద్దఎత్తున దాడులకు పాల్పడుతున్నాయి. అనంతపురం జిల్లాలోని తాడిపత్రిలో మరోసారి వైసీపీ అల్లరి మూకలు దాడులకు తెగడుతున్నాయి. తాడిపత్రి పట్టణంలో తెలుగుదేశం పార్టీ జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటిపై వైసీపీ కార్యకర్తలు రాళ్ల దాడులకు పాల్పడ్డారు. వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డి అనుచరులు రాళ్లదాడి చేశారు. ఈ రాళ్లదాడిలో పలువురు టీడీపీ నేతలు, అడిషనల్ ఎస్పీ రామకృష్ణకు తీవ్రగాయాలు అయ్యాయి. ఎస్పీని స్థానిక ఆస్పత్రికి తరలించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటి వద్ద వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున చేరి రాళ్ల దాడులకు పాల్పడుతున్నాయి. వైసీపీ నేతలను అడ్డుకోడానికి టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నారు. వైసీపీ, టీడీపీ నేతలు పరస్పరం రాళ్ల దాడులు చేసుకుంటున్నారు. ఇరు వర్గాలను పోలీసులు చెదరగొట్టారు. తాడిపత్రి టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటి వైపు టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి, అనుచరులు దూసుకు పోతున్నారు. దాడులను అడ్డుకోవడానికి పోలీసులు బాష్ప వాయువును ప్రయోగించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటికి, పెద్దారెడ్డి ఇంటికి మధ్యలో ఉన్న కాలేజీ గ్రౌండ్ రణరంగంగా మారింది. కార్యకర్తలను చదరగొట్టేందుకు పోలీసులు ఓపెన్ చేశారు. దీంతో తాడిపత్రిలో తీవ్ర టెన్షన్ నెలకొంది.

# మోడీ ఆస్తులు... మూడు కోట్లు

(మొదటిపేజీ తరువాయి)



చేయడానికి గడువు నేటితో ముగియనుంది. ఇక్కడ ప్రధానిపై కాంగ్రెస్ నుంచి యూపీ రాష్ట్ర పార్టీ శాఖ అధ్యక్షుడు అజయ్‌రాయ్ నిలబడిన సంగతి తెలిసిందే. మోదీపై ఈయన పోటీ చేయడం వరుసగా మూడోసారి కావడం గమనార్హం. 2014లో ప్రధాని తొలిసారి ఇక్కడ పోటీ చేయగా.. 56శాతం ఓట్లతో విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అజయ్ రాయ్‌కి కేవలం 75 వేల ఓట్లు దక్కాయి. ఆమ్ ఆద్మీ తరఫున అరవింద్ కేజ్రీవాల్ రెండో స్థానంలో నిలిచారు. ఇక, 2019 ఎన్నికల్లో ప్రధానికి 63 శాతం ఓట్లు రాగా అజయ్‌రాయ్‌కి 14శాతం ఓట్లు దక్కాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి లోక్ సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. వరసగా మూడోసారి ఇక్కడి నుంచి మోదీ బరిలోకి దిగారు. 2019, 2014లో కూడా వారణాసి నుంచి మోదీ పోటీ చేసి గెలుపొందిన సంగతి తెలిసిందే. నామినేషన్ వేసిన తర్వాత రుద్రాక్ష కన్వెన్షన్ సెంటర్‌లో పార్టీ కార్యకర్తలతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. వారణాసిలో లోక్‌సభ అభ్యర్థిగా మరోసారి పోటీచేస్తున్న నరేంద్ర మోదీ సోమవారం ఆరు కిలోమీటర్ల మేర పట్టణంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. విద్యా రంగ సంస్కర్త మదన్‌మోహన్ మాలవీయా విగ్రహానికి పూలమాల సమర్పించి యాత్రను ప్రారంభించారు. రోడ్‌షోలో ఆయన వెంట యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ ఉన్నారు. ప్రధానమంత్రికి ఆహ్వానం పలుకుతూ, కనీసం వంద చోట్ల స్వాగత తోరణాలు ఏర్పాటుచేశారు. కాషాయ దుస్తులు ధరించిన మహిళలు రోడ్డుకు అటు ఇటు పెద్దఎత్తున గుమిగూడి రోడ్‌షోకు స్వాగతం పలికారు. నరేంద్రమోదీపై పూలవర్షం కురిపించారు.

### సొంత ఇల్లు కారు లేని మోడీ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తనకున్న ఆస్తుల వివరాలను వెల్లడిరచారు. రూ.3.02 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని ప్రకటించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థిగా వారణాసిలో ఆయన సోమవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా అఫిడవిట్‌లో తన ఆస్తుల వివరాలను పొందుపరిచారు. అందులో తన పెట్టుబడులు, స్థిర, చరాస్తులను డిక్లేర్ చేశారు. 2014లో మోదీ డిక్లేర్ చేసిన ఆస్తులతో పోల్చుకుంటే 2019లో ఆస్తులు స్వల్పంగా పెరిగాయి. 2014లో తన ఆస్తి విలువ రూ1.66 కోట్లు ఉన్నట్టు ఆయన డిక్లేర్ చేశారు. 2019లో అది రూ.2.51 కోట్లకు పెరిగినట్టు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కాగా, తాజాగా ఆయన ప్రకటించిన ఆస్తుల వివరాల ప్రకారం, రూ.2.67 లక్షలు విలువచేసే నాలుగు బంగారు ఉంగరాలు ఉన్నాయి. అదనంగా, రూ.9.12 లక్షలు విలువచేసే నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్స్ ఉన్నాయి. ఎన్ఎస్‌సీలో ఆయన పెట్టుబడి 2019లో 7.61 లక్షల నుంచి సుమారు రెండు లక్షలు పెరిగింది. దీనికితోడు, రూ.2.85 కోట్లు బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో ఉన్నట్టు 2024 అఫిడవిట్ తెలిపింది. అయితే, ప్రధానికి ఎలాంటి భూములు కానీ, ఇల్లు, కారు, షేర్లు, మ్యూచుఫల్ ఫండ్స్‌లో పెట్టుబడులు కానీ లేవు. ఆయన చేతిలో రూ.52,920 నగదు మాత్రమే ఉంది. ప్రభుత్వ జీతం, బ్యాంకుల నుంచి వడ్డీలను తన ఆదాయ మార్గాలుగా మోదీ ప్రకటించారు. తన భార్య ఆదాయ మార్గాలు తనకు తెలియవని ఆయన తన అఫిడవిట్‌లో స్పష్టం చేశారు. అలాగే, తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు కానీ, ప్రభుత్వ బకాయిలు కానీ లేవని ఆయన ప్రకటించారు. ఇకపోతే 1978లో ఢిల్లీ యూనివర్సిటీలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ 1983లో గుజరాత్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ పూర్తి చేసినట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇప్పటివరకు తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని తెలిపారు. ఏడో దశలో భాగంగా జూన్ ఒకటిన వారణాసిలో పోలింగ్ జరగనుంది.

# కాంగ్రెస్ 13 స్థానాల్లో గెలుస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

ధీమా వ్యక్తం చేశారు. బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో దేశం మొత్తం విరీద 210 ఎంపీ సీట్లు కూడా దాటేలా లేదన్నారు. తెలంగాణలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 9 నుంచి 13 ఎంపీ స్థానాలు గెలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ సరళిపై మంగళవారం ఆయన విరీడియాతో మాట్లాడారు. సికింద్రాబాద్‌లో గతం కంటే పోలింగ్ మెరుగైందని, కాంగ్రెస్ అభ్యర్థికి కనీసం 20 వేల మెజార్టీ వస్తుందన్నారు. ఆరేడు స్థానాల్లో భారాసకు డిపాజిట్లు కూడా రావు. మెదక్‌లో భాజపా మూడో స్థానంలోకి వెళ్లింది. ఏ పార్టీకి ఆ పార్టీ పనిచేసి ఉంటే అంచనా వేయడం సులువు. భారాస శ్రేణులు పూర్తి స్థాయిలో భాజపాకు పనిచేశాయి. భాజపాకు ఇవాళ ఫీడ్ బ్యాక్ తెప్పించుకుంటే 13 స్థానాలు వస్తాయని సమాచారం ఉంది. ఇంతటితో రాజకీయ కార్యకలాపాలు ముగిశాయి. ఇప్పటినుంచి పరిపాలనపై దృష్టి ఉంటుందన్నారు. రేపటి నుంచి పరిపాలనపై పూర్తిగా దృష్టి పెడుతామన్నారు. ధాన్యం కొనుగోలు రుణమాఫీపై దృష్టి పెడతామని వివరించారు. స్కూళ్లు ఓపెన్ అవుతాయి కాబట్టి వాటిపై దృష్టి పెడుతామని అన్నారు. రుణమాఫీ కోసం ఎఫ్ఆర్బీఎం పరిధిలో లోన్ తీసుకుంటామని చెప్పారు. ఇక రాజకీయం ముగిసిందని.. రాష్ట్రంలో తన దృష్టి పూర్తిగా పరిపాలనపైనే పెడుతానని తెలిపారు. ప్రతిపక్షాలు విమర్శలు ఏం అనుకున్న తాను పట్టించుకోనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు కూడా పూర్తిగా ఇవ్వలేదని ప్రతిపక్షాలు అన్నాయని, ఇప్పుడు రైతు బంధు నిధులు వేశాక మా క్రెడిట్ అని చెబుతున్నారని అన్నారు. అసెంబ్లీలో చర్చ చేసి ఏద్కెనా నిర్ణయం తీసుకుంటామని లేదంటే అఖిలపక్షం పెడుతామని చెప్పారు. రేషన్ షాపుల్లో నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసి పంచుతామని స్పష్టం చేశారు. సామాన్యులు కొనుగోలు చేసే 9 వస్తువులు రైతుల నుంచి కొనుగోలు చేసి ఇస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తామని హావిరీ ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రజలకు ఇస్తామని మాటిచ్చారు. స్టేట్‌కు ఏం కావాలో వాటిని అమలు చేసేలా చూస్తామని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రైతు రుణమాఫీ, సమస్యలు, విద్యా సంవత్సరం మొదలుకానుంది, సన్నబియ్యం సరఫరా, పుస్తకాలు, యూనిఫామ్ తదితర అంశాలపై సవిరీక్ష చేస్తా. ఫార్మర్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి దానికి ఆదాయం సమకూర్చుతాం. దాని ద్వారా రుణం తీసుకుని రైతు రుణమాఫీ చేస్తాం. రైతుకు పెట్టుబడి, గిట్టుబాటు ధరలపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. రేషన్ దుకాణాల ద్వారా గతంలో మాదిరి ఎక్కువ వస్తువులు తక్కువ ధరకు ఇస్తాం. ఏయే వస్తువులు ఇవ్వొచ్చో పరిశీలించి నిర్ణయిస్తాం. ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని సీఎం స్పష్టం చేశారు.

# ఐదు నెలల్లో... కాంగ్రెస్ చిల్లర మల్లర పనులు

(మొదటిపేజీ తరువాయి)

సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలో లేని పార్టీలు.. బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, బీజూ జనతాదళ్ లాంటి ప్రాంతీయ శక్తులే కేంద్రంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయన్నారు. ఇకపోతే ఐదు నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం టైం పాస్‌గా నడిపింది. ప్రజల సమస్యల పట్ల అవగాహన లేకుండా.. అన్ని చిల్లర మల్లర అంశాలు తీసుకుని మేడిగడ్డ, శ్వేతపత్రాలు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై ఫోకస్ చేసి ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యత్నించిందని కేటీఆర్ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ సైనికులు అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించబోతున్నాం. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది. ఈనాడ్కెనా ఏనాడ్కెనా బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామరక్ష అని ప్రజలకు అర్థమైంది. ఆ రెండు పార్టీలు సన్నాయి నొక్కులు నొక్కడానికి, విమర్శలు చేయడానికి, కేసీఆర్‌ను దూషించడానికి పరిమితం అయ్యాయన్నారు. తెలంగాణకు ఏం చేయకపోయినా అడ్డగోలు విమర్శలు చేశాయి. వీరి వల్ల ఏం కాదని ప్రజలకు అర్థమైపోయింది. ఈ ఎన్నికల్లో చేసిన కృషి స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది కాబోతుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి అయితే పరిస్థితి బాగుండదు. ఈ ఐదు నెలల్లోనే ఎక్కడ లేని వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఐదు నెలల్లోనే అసాధారణ వ్యతిరేకత వచ్చిందన్నారు. అడ్డగోలు హావిరీలిచ్చి నెరవేర్చలేదనే కోపంతో ప్రజలు ఉన్నట్లు పలువురు నాయకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల తర్వాతన్కెనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకొని 420 హావిరీలు అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు. కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు.ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు ఈ రెండు పార్టీల వైఖరి ఉందని కేటీఆర్ మండిపడ్డారు. కొత్త జిల్లాలను రద్దు చేయాలని, కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని చిల్లర ప్రయత్నం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కారు. రైతుభరోసా అని చెప్పి మోసం చేశారు. రుణమాఫీ విషయంలో తేదీలు మార్చుతూ సీఎం ఒట్లకు పరిమితమయ్యారు. రైతాంగమంతా కేసీఆర్ ఉన్నప్పుడే వ్యవసాయం బాగుండే అంటున్నారు. తెలంగాణ నుంచి నలుగురు ఎంపీలను గెలిపించినా ఏం అభివృద్ధి జరగలేదు. కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను అర్థం చేసుకుని 17 నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టాం. 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించి సామాజిక సమతూకాన్ని పాటించి, బలహీన వర్గాలకు బీఆర్ఎస్ పార్టీ న్యాయం చేసిందని కేటీఆర్ తెలిపారు. బీజేపీ అభ్యర్థులు ఆరేడుగురు, కాంగ్రెస్‌లో నలుగురు అభ్యర్థులు మా పార్టీ నుంచి పోయిన వారే ఉన్నారు. గులాబీ సైనికులు రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటమలు పట్టించారు. కేసీఆర్ పోరు బాటకు జనం నుంచి వచ్చిన స్పందనతో కార్యకర్తల్లో ఉత్సాహం జోష్ వచ్చింది అని కేటీఆర్ తెలిపారు.

# రిలాక్స్ మోడ్‌లోకి జగన్

(మొదటిపేజీ తరువాయి)

గడిపిన జగన్ కుటుంబంతో కలిసి లండన్ కు వెళ్లి రిలాక్స్ కానున్నారు. ఎన్నికల పోలింగ్‌కి ఫలితాలకు మధ్య 20 రోజుల సమయం ఉండటంతో జగన్ విదేశీ పర్యటన ప్లాన్ చేసుకున్నారు. జూన్ 1న తిరిగి ఏపీకి రానున్నారు. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. కాగా సీఎం జగన్‌పై ఆస్తుల కేసులు ఉన్నాయి.. ఆయనకు సీబీఐ కోర్టు షరుతులతో బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్ షరతుల ప్రకారం జగన్ దేశం విడిచి వెళ్లరాదు. అందుకే లండన్ వెళ్లేందుకు అనుమతి కోరుతూ సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జగన్‌కు అనుమతిని సిబ్కె వ్యతిరేకించింది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ఖాళీ సమయం, తీరిక దొరకదని భావించి చాలా మంది పొలిటికల్ లీడర్స్ రిలాక్స్ మూడ్ లోకి వెళ్లిపోయారు. ఈ క్రమంలోనే సీఎం జగన్ కూడా తన సతీమణి వైఎస్ భారతితో కలిసి లండన్‌కు వెళ్లనున్నారు. అక్కడ తన కుమార్తెతో సరదాగా గడిపేందుకు కుటుంబంతో కలిసి వెళ్లే క్రమంలో హైదరాబాద్ నాంపల్లి సీబీఐ కోర్టును అనుమతి కోరుతూ పిటిషన్ వేశారు. అయితే దీనిపై గత వారం వాదోపవాదనలు జరిగాయి. అయితే సీఎం జగన్ తరఫు న్యాయవాదులు కూడా అందుకు కౌంటర్ చేశారు. జగన్ ఒక రాజకీయ పార్టీని నడుపు తున్నారని, ప్రస్తుతం ఆయన రాజ్యాంగబద్ధమైన ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారని, ఆయనను నమ్ముకుని ఒక రాష్ట్రంతో పాటు పార్టీ నేతలు ఉన్నారని కోర్టుకు తెలిపింది. దీనిపై వాదనలు విన్న సీబీఐ న్యాయమూర్తి తీర్పును మే 14కు వాయిదా వేశారు. తిరిగి మంగళవారం తీర్పు వెలువరించే క్రమంలో సీఎం వైఎస్ జగన్ కు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. చట్టంలోని రైట్ టు ట్రావెల్ అబ్రాడ్ ప్రకారం బెయిల్ లో ఉన్న వ్యక్తికి అతని పరిస్థితులు, ప్రవర్తనను బట్టి విదేశాలకు వెళ్లేందుకు అవకాశం కల్పించవచ్చని తెలిపింది. దీంతో మే 17 నుంచి జూన్ 1 వరకు లండన్ వెళ్లేందుకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కుటుంబంతో కలిసి వెకేషన్‌కు విదేశాలకు వెళ్లేందుకు సీఎం జగన్ కోరిన అనుమతిని మంజూరు చేసింది. గతంలో తన కుమార్తె పెద్ద చదువుల నిమిత్తం ఆమెను లండన్‌లో విడిచిపెట్టి వచ్చేందుకు కూడా తోడుగా వెళ్లారు. ఇలా చాలా సార్లు సీఎం జగన్ విదేశాలకు వెళ్లి తిరిగి కోర్టు చెప్పిన గడువులోపు తిరిగి రావడంతో ఈ సారి కూడా విదేశాలకు వెళ్లేందుకు కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## తెలంగాణలో... మూడు రోజుల తేలికపాటు వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. గురువారం ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కి.విరీ వేగంతో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడిరచింది. పశ్చిమ విదర్భ దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.విరీ ఎత్తులో ఆవర్తనం ఏర్పడిరదని వాతావరణకేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో రాగల మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షాలు పడతాయని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడిరచింది. బుధవారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాలో 30, 40 కిలోవిరీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఇక గురువారం ఉదయం నుంచి భారీగా ఈదురు గాలులతోపాటు ఓ మోస్తరుగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మహారాష్ట్రలోని పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.విరీ ఎత్తులో అవర్తనం ఏర్పడిరదని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో వివరించింది. ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అయితే వర్షాల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశముందని ఈ నేపథ్యంలో తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆ యా జిల్లా ఉన్నతాధికారులకు సూచించినట్లు వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అలాగే ఈ వర్షాల కారణంగా ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు వివరించారు.

## ఎమ్మెల్సీ బరిలో ... 52 మంది అభ్యర్థులు

(మొదటిపేజీ తరువాయి)

52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 2021లో ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. అయితే గతేడాది డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలిచారు. దీంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ పదవి కాలం మార్చి 2027 వరకు ఉంది. పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి ఆరు నెలల్లోగా ఉప ఎన్నిక నిర్వహించాలన్న నిబంధనలు ఉన్నాయి. దీంతో ఈ స్థానానికి ఎన్నికల సంఘం ఉప ఎన్నికను నిర్వహిస్తోంది.

### బరిలో 52 మంది అభ్యర్థులు..

ఈ పట్టభద్రుల నియోజకవర్గం ఉమ్మడి వరంగల్ – ఖమ్మం – నల్లగొండ జిల్లాల్లో విస్తరించి ఉంది. 12 జిల్లాల్లో 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా ఉన్నారు. వీరిలో 2,87,007 మంది పురుషులు కాగా, 1,74,794 మంది మహిళలు, ఇతరులు ఉన్నారు. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా నల్గొండ జిల్లా కలెక్టర్ హరి చందన వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక స్థానానికి నిన్నటితో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. మొత్తం 63 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయగా, 11 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో 52 మంది అభ్యర్థులు ఉన్నారు.

### ప్రధాన పార్టీల అభ్యర్థులుగా..

కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ పోటీ చేస్తున్నారు. 2021 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న మల్లన్న రెండో స్థానంలో నిలిచారు. ఈసారి ఆయన కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేష్ రెడ్డి పోటీ చేస్తున్నారు. బిజెపిలో చాలా కాలం పని చేసిన రాకేష్ రెడ్డి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ లో చేరారు. రాకేష్ రెడ్డిని బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. బిజెపి అభ్యర్థిగా ప్రేమేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. 2021 ఎన్నికల్లో కూడా బిజెపి తరఫున ప్రేమేందర్ రెడ్డి పోటీ చేశారు. తిరిగి రెండోసారి పోటీపడుతున్న ప్రేమేందర్ రెడ్డి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. వరంగల్ –ఖమ్మం –నల్లగొండ పట్టబదుల స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నిక పోలింగ్ ఈనెల 27వ తేదీన జరగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఎన్నికల అధికారులు తెలిపారు.12 జిల్లాల పరిధిలో 605 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. బ్యాలెట్ పేపర్ ద్వారా జరిగే ఈ ఎన్నికలో 4.63 లక్షల మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. జూన్ 5న ఓట్ల లెక్కింపు ఉంటుందని, కౌంటింగ్ ప్రక్రియ రెండు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# ముంబైలో హోర్డింగ్ కూలి 14 మంది మృతి

(మొదటిపేజీ తరువాయి)

బిఎంసిలోని రాజావాడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఈ యాక్సిడెంట్ తర్వాత రకరకాల షాకింగ్ విషయాలు బయటకు వస్తున్నాయి. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఈ ప్రమాదం సంభవించిన హోర్డింగ్ పేరు ‘లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్’లో నమోదైంది. ఇది ముంబైలో అతిపెద్ద హోర్డింగ్‌గా ‘లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్’లో నమోదైంది.

ఈ ప్రమాదం తర్వాత హోర్డింగ్ యజమానిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. ఈ విషయంలో అనేక షాకింగ్ విషయాలు వెల్లడవుతున్నాయి. ఘట్‌కోపర్ ప్రాంతంలోని పెట్రోల్ పంప్ సమీపంలో ఏర్పాటు చేసిన హోర్డింగ్ అక్రమమని పోలీసుల విచారణలో తేలింది. అంతేకాదు ఈ విషయం ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) అధికారులకు ముందే తెలుసు.

బిఎంసి నిబంధనల ప్రకారం 40×40 అడుగుల పరిమాణంలో హోర్డింగ్‌లు పెట్టడానికి అనుమతి ఇచ్చారు. సోమవారం జరిగిన ప్రమాదం తర్వాత హోర్డింగ్ సైజు 120×120 అడుగులు ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. అంతే కాదు కేసు దర్యాప్తులో ఆ హోర్డింగ్ అందరికి కనిపించేందుకు చుట్టుపక్కల చెట్లకు విషపూరిత ఇంజెక్షన్లు ఇచ్చి ఎండబెట్టినట్లు కూడా షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది.

### ఏప్రిల్‌లోనే ఎఫ్ఐఆర్ నమోదు

నిబంధనలను ఉల్లంఘించినందుకు హోర్డింగ్‌లను నిర్వహించే ఏజెన్సీ అయిన ఇగో మీడియాపై మున్సిపల్ కార్పొరేషన్ ట్రీ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్ డిసెంబర్ 2023లో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పోలీసు విచారణలో వెల్లడైంది. బి ఎం సి అధికారులు రెండు వారాల క్రితం ఏప్రిల్‌లో పోలీసులను సంప్రదించారు. ఈ విషయమై పోలీసులు ఫిర్యాదు కూడా నమోదు చేశారు. అక్రమ హోర్డింగ్‌ల దగ్గర ఉన్న చెట్లు ఒక్కసారిగా ఎండిపోయి చనిపోయాయని పోలీసులకు అందిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీని వెనుక ఎవరి కుట్రో ఉందని పేర్కొన్నారు.

హోర్డింగ్‌కు సమీపంలో ఉన్న పెద్ద చెట్లకు ఇంజెక్ట్ చేసి ఎండబెట్టారు. తూర్పు ఎక్స్‌ప్రెస్‌వేపై చెట్లు కూలిన సంఘటనలు రెండు వేర్వేరుగా ఉన్నాయని బి ఎం సి తెలిపింది. మొదటి సంఘటన గతేడాది డిసెంబర్‌లో



జరిగింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఇలాంటి ఘటనే వెలుగులోకి వచ్చింది. ఈ చెట్ల వేర్లకు రంధ్రాలు చేసి విషం పోసినట్లు విచారణలో తేలింది. ఎండిన చెట్లను నరికేందుకు వీలుగా ఈ ప్రయోగం చేసినట్లు వెల్లడించారు. మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ భూషణ్ గాగ్రానీ మాట్లాడుతూ పెద్ద హోర్డింగ్‌లు ప్రజలకు దూరం నుంచే కనిపించేలా చేసేందుకు చేదానగర్ జంక్షన్ ప్రాంతంలో 8 చెట్లకు విషాన్ని ఇంజెక్ట్ చేశారు. ఈ విషయమై బీఎంసీ పోలీసులు కేసు కూడా నమోదు చేశారు.

అదే సమయంలో సోమవారం జరిగిన ఘోర ప్రమాదం తరువాత పోలీసులు, బి ఎం సి విభాగాలు మళ్లీ మేల్కొన్నాయి. ముంబై మునిసిపల్ కార్పొరేషన్ హోర్డింగ్‌లను నిర్వహిస్తున్న సంస్థ ఇగో మీడియా యజమాని భవేష్ భిడేపై పంత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఈ మీడియా సంస్థకు చెందిన మరో మూడు హోర్డింగ్‌లను తొలగించాలని మున్సిపాలిటీ నోటీసు జారీ చేసింది. దీంతో వెంటనే మూడు హోర్డింగ్‌లను తొలగించే ప్రక్రియను ప్రారంభించారు. దీనితో పాటు జి ఆర్ పి కమీషనర్ రవీంద్ర షిస్వే, ఈ విషయంపై వెంటనే దర్యాప్తు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైల్వే భూముల్లో హోర్డింగ్‌లు పెట్టేందుకు అనుమతి ఎప్పుడు, ఎవరి ద్వారా ఇచ్చారు. నిబంధనలు పాటించారా లేదా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు.

# ఉద్యమకారుడు చికిత్స ఖర్చులు భరిస్తాను

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**రామంతపూర్, మే 14 (నిఘా న్యూస్):** రామాంతపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకుడు మధుసూదన్ రెడ్డి గతకొంతకాలంగా సైనస్ సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బిఆర్ఎస్ నాయకుడు గంథం నాగేశ్వరావు ద్వారా సమస్యను ఎమ్మెల్యే కు తెలపగా,విషయం తెలిసినవెంటనే హాస్పిటల్ కి వెళ్ళి అతని ఆరోగ్యపరిస్థి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ కు తెలిపారు,హాస్పిటల్ కి సంబందించి వైద్య కర్చులను ఎమ్మేల్యే చూసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమము లో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు, శ్రీనివాస్ రెడ్డి, మందపాటి శ్రీనివాస్ రెడ్డి, రమేష్, ప్రశాంత్ తదితరులు పాల్గోన్నారు.

# సీబీఎస్ఈలో పల్లవి విద్యార్థుల ప్రతిభ



**బోడుప్పల్, మే 14 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుతమైన అంకితభావంతో 2023-24 బోర్డు పరీక్షలలో అసాధారణ ఫలితాలను సాధించారు. 100శాతం ఉత్తీర్ణతతో విద్యార్థులంతా తమ సత్తా చాటారు. అనేక మంది విద్యార్థులు కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేశారు. రామారామ్ ఐశ్వర్య - 97.6 శాతం, నరవుల శ్రీ మానస రెడ్డి - 97.2 శాతం, అర్పిత్ సింగ్ గడోడియా - 97 శాతం మార్కులతో టాపర్లు గా నిలిచారు. సీబీఎస్సీ (2023-24) బోర్డ్ ఎగ్జామ్స్‌లో అధిక స్కోరును సాధించడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, 10వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులను స్కూల్ యాజమాన్యం హృదయ పూర్వకంగా అభినందించారు. స్కూల్ చైర్మన్ మల్క కొమరయ్య, డైరెక్టర్ సుశీల్ కుమార్, సీఈఓ మల్క యశస్వి, ప్రిన్సిపల్ టి.తనూజ, ఉపాధ్యాయులు కలసి విద్యార్థులను ఈ స్థాయికి తీసుకు రావడంలో ఎంతో శ్రమించడం జరిగింది. పాఠశాల సగటు 80.2 శాతం, గణితంలో ఇద్దరు విద్యార్థులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో 28 మంది విద్యార్థులు నూటికి నూరు మార్కులు తెచ్చుకున్నారు.

# సిబిఎస్ఈ ఫలితల్లో ఆక్స్ ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ

## అభినందించిన స్కూల్ చైర్పర్సన్ ఎం.ప్రార్థన




**హైదరాబాద్, మే 14 (నిఘా న్యూస్):** సీబీఎస్ఈ ఫలితాల్లో వరుసగా 10వ సం.లుగా వంద శాతం ఫలితాలను సాధించిన సందర్భంగా హిమాయత్‌నగర్‌లోని ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హైస్కూల్ యాజమాన్యం విద్యార్థులను అభినందించింది. ఈ మేరకు మంగళవారం పాఠశాల వైస్ చైర్‌పర్సన్ మణికొండ ప్రార్థన మాట్లాడుతూ పరీక్షల సమయంలో నిరంతరంగా తాము అందించిన, ప్రణాళికాబద్ధమైన షెడ్యూల్‌లు, మార్గదర్శకత్వం,మద్దతుతోఈ విజయం సాధ్యమైందన్నారు. అకడమిక్ ఎక్సలెన్స్ పట్ల అచంచలమైన నిబద్ధత, ఉపాధ్యాయుల అంకితభావం, పట్టుదలతో కలిసి ఈ అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను ఆమె ప్రశంశించారు. గరిష్ట విద్యార్థులు ఏ-2 గ్రేడ్‌లు సాధించారని స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్ పేర్కొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్ వద్ద మూడంచెల భద్రత




**విశాఖపట్నం, మే 14 (నిఘా న్యూస్):** ఆంధ్ర యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖలో ప్రశాంతంగా జీరో వైలెన్స్ గా పోలింగ్ ప్రక్రియ కొనసాగిందన్నారు. ఎక్కడా కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదన్నారు. స్ట్రాంగ్ రూముల దగ్గర కౌంటింగ్ వరకు మూడంచెల భద్రత ఉంటుందని ఆయన వెల్లడించారు. ఆంధ్ర యూనివర్సిటీలో ఇంజనీరింగ్ క్యాంపస్ లో స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాటు చేశామని, సీసీ కెమెరాలు ద్వారా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ఉంటాం అని తెలిపారు. ప్రజలు ఎన్నికల నిర్వహణకు పూర్తిగా సహకారం అందించారని వైజాగ్ సిపి రవిశంకర్ తెలిపారు.

# భట్టికి స్వాగతం పలికిన పెద్దపల్లి ఎమ్మెల్యే



**పెద్దపల్లి, మే 14 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మంథని పర్యటనలో భాగంగా మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం పలికిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన కుండ భానుచందర్



**మేడ్చల్, మే 14 (నిఘా న్యూస్):** గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ 5వ వార్డు యువ నాయకుడు కుండ భానుచందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలను చూసి యువత అంత పార్టీలో చేరుతున్నట్లు మున్సిపల్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగ కాంగ్రెస్ పార్టీలో చేరిన 5వ వార్డు యువనాయకుడు భానుచందర్ మాట్లాడుతూ గుండ్లపోచంపల్లిలో మరికొంత మంది యువకులు పార్టీలో చేరుతున్నరని, అలాగే తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాల దృశ్య రాష్ట్ర రాజకీయాల్లో అనేక మార్పులు వస్తున్నాయి, అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు మంచి మెజార్టీతో ఇచ్చి అధికారనీ కట్టబెట్టారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని భానుచందర్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరియు మహిళలు ఎంతో ఆనందంగా ఉన్నారని, రానున్న రోజుల్లో తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కూడా ఆయన జోస్యం చెప్పారు. అదేవిధంగా గుండ్లపోచంపల్లి మున్సిపల్ లో మరికొందరు నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు కూడా ఆయన తెలిపారు.మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంటులో పట్నం సునీత రెడ్డి అత్యధిక మెజార్టీ తో గెలుస్తున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, భేరి ఈశ్వర్, సుధాకర్, ఫిలిప్స్, కృష్ణ రెడ్డి, కిషన్, నవీన్,మహేష్, భాస్కర్, మహేందర్ వర్మ, వెంకట్, ప్రవీణ్, షబ్బీర్, పరిటాల సూరి, నందు,సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలకు స్ట్రాంగ్ రూమ్ లో సీల్ వేసిన అధికారులు



## హాజరైన వివిధ పార్టీల నేతలు

**ఉప్పల్, మే 14 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి సోమవారం జరిగిన పోలింగ్ కు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల యంత్రాలను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా హెూలీ మేరీ కాలేజీ, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, వెస్లీ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లకు మల్కాజిగిరి నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ డాక్టర్ ప్రియాంక శుక్లా, జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్,అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి,వివిధ రాజకీయ పార్టీల ఏజెంట్ ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లకు సీల్ వేసి భద్రపరచడం జరిగిందని జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్ అన్నారు. మంగళవారం హెూలీ మేరీ కాలేజీ,సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, సికింద్రాబాద్ వెస్లీ కాలేజీలో ఈవిఎమ్ లను భద్రపరచడం జరిగింది. స్ట్రాంగ్ రూమ్ లకు సిఆర్పిఎఫ్ సిబ్బంది 24 గంటలు నిరంతర పర్యవేక్షణ వుంటుందని అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ లోని మేడ్చల్, మల్కాజిగిరి,ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల లకు సంబంధించిన ఈవిఎమ్ లను కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈ వి యం యంత్రాలను హెూలీ మేరీ కళాశాల లోని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచడం జరిగిందని,అలాగే ఎల్ బి నగర్ అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబందించిన ఈవి ఎంలు సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెగ్మెంట్ కు సంబందించిన ఈవిఎంలు వెస్లీ కళాశాలలో భద్రపరచడం జరిగిందని, స్ట్రాంగ్ రూమ్ లకు సీల్ వేసి మూడు అంచల పటిష్ఠ భద్రత ను ఏర్పాటు చేయడం జరిగిందని రిటర్నింగ్ అధికారి గౌతమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సెగ్మెంట్ ల ఏ ఆర్ ఓ లు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై.. దాడులను ఖండిస్తూ అఖిలపక్షం నిరసన

## అంబేద్కర్ కి వినతి పత్రం అందచేత




**బయ్యారం, మే 14 (నిఘా న్యూస్):** మహబూబాబాద్ జిల్లాలో ఇసుక మాఫియా పెట్రేగిపోతుంది. తాజాగా ఇసుక మాఫియా గురించి వార్త రాశాడనే అక్కసుతో మహబూబాబాద్ జిల్లా బయ్యారంకు చెందిన మాజీ మావోయిస్ట్ ముల్కరి జగ్గన్న అలియాస్ సత్తి రెడ్డి అనే వ్యక్తి బయ్యారం మండలంలో రిపోర్టర్ గా పని చేస్తున్న నాయిని ఇంద్ర రెడ్డిపై కర్రతో దాడీ చేసి హత్యా యత్నం చేయడాన్ని అఖిల పక్ష పార్టీ నాయకులు ఖండించారు. లోక్ సభ ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రం వద్ద విధుల్లో ఉన్న జర్నలిస్ట్ పై జరిగిన దాడిని ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు ఖండించారు.మాజీ నక్సల్ ముసుగులో రిపోర్టర్స్ పై దాడులు చేస్తున్న ఇతనిపై పోలీసులు హత్య యత్నం కేసు నమోదు చేయాలని నేతలు డిమాండ్ చేశారు.ఈ దాడిని నిరసిస్తూ బయ్యారం అఖిల పక్ష నేతలు, బయ్యారం ప్రెస్ క్లబ్ సభ్యులు నల్ల బ్యాడ్జిలు ధరించి అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియజేసి అంబేద్కర్ కు వినతి పత్రం అందజేశారు,బయ్యారం పోలీసులు పటిష్టంగా కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని జర్నలిస్ట్ లు, పార్టీ నేతలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుమన్ రెడ్డి, ఉప్పలపాటి దినేష్, ప్రెస్ మిత్రులు,ప్రకాష్ రెడ్డి, నర్సింహా రావు, వెంకటేశ్వర్లు, నర్సయ్య, చంద్ర మౌళి, నవీన్, సంపత్, భయ్యా గణేష్, మహేష్, వెంకట్రామ్,మునేందర్, వినయ్, కపిల్, సిపిఎమ్ పార్టీ నాయకులు వల్లలా వెంకన్న, మోహన్,పిడిఎస్యూ రాకేష్, సిపిఐ ఎమ్ఎల్, న్యూ డెమోక్రసీ,తుడుం వీరభద్రం,బిజెపి మండల నాయకులు వన్నం రామారావు, కాంగ్రెస్ పార్టీ నేత నాయిని శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రాజు, బిఆర్ఎస్ నేతలు, కీర్తి ఉదయ్, కంబాల లెనిన్, తోట గోపి, దావ శ్రీ కాంత్, గణేష్, సందీప్, తదితరులు పాల్గొనీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

# ఒకప్పుడు త్రాగునీరు పంట నీరు అందించిన చెరువులు



- గంభీరావుపేట మండల కేంద్రంలో చెరువులోకి మురుగునీరు వెళుతున్న దృశ్యం..
- మురికి నీటితో కలుషితమవుతున్న వెంకటాద్రి చెరువు
- మానవ తప్పిదాలతో కలుషితమవుతున్న జలాలు
- చెరువులను పరిరక్షించాలంటున్న ప్రజలు

**గంభీరావుపేట, మే 14 (నిఘా న్యూస్):** ఒకప్పుడు ప్రజలు తాగేందుకు పంటలకు స్వచ్ఛమైన నీరు అందించిన చెరువులు నేడు మానవ తప్పిదాలతో కాలుష్య కేంద్రాలుగా మారుతున్నాయి. ప్రజలు యదేచ్ఛగా మురుగునీటిని వదులు తుండడంతో చెరువుల్లోకి చేరి కలుషితం అవుతున్నాయి. దాంతో చెరువులు దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. గంభీరావుపేట మండల కేంద్రంలోని వెంకటాద్రి చెరువు మురుగు నీటితో కలుషిత మవుతోంది. చెరువులోకి కలిసిక నీటిని ఇలాగే వదిలితే భూగర్భ జలాలు కూడా కలుషిత మవుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చెరువు నీరు కలుషితం కావడంతో దానిపై ఆధారపడిన మత్స్యకారులు రజకులు తమ వృత్తిని కొనసాగించలేని పరిస్థితి. గొర్రెలు మేకలు పశువులు చెరువులోని నీటిని తాగి రోగాల బారిన పడే అవకాశం ఉందని,రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా గంభీరావుపేట పట్టణం నుంచి వెలువడే కలుషిత నీరు చెరువులో చేరకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### చెరువులను కాపాడాలి...



గ్రామం నుండి వచ్చే మురుగు నీటితో వెంకటాద్రి చెరువులో నీరు పూర్తిగా కలుషితమవుతోంది. కలుషిత నీరు చెరువులో చేరకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇప్పటికైనా చర్యలు తీసుకోకుంటే భవిష్యత్తులో భూగర్భ జలాలు కలుషితమై మరింత నష్టం జరుగుతుంది.

*-ఎగదండీ స్వామి, గంభీరావుపేట మాజి ఎంపీటీసీ*

### అధికారులు చర్యలు తీసుకోవాలి



ప్రజలు చెత్త వేయడంతో వెంకటాద్రి చెరువు నీరు కలుషితమవుతోంది. మురుగు నీటిని చెరువులోకి వెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. అధికారులు గ్రామస్తులతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలి. చెరువులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

*- కోడె రమేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు*

# పిడుగుపాటుకు గేద మృతి



**కోదాడ, మే 14 (నిఘా న్యూస్):** అనంతగిరి మండలంలో మంగళవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడి మండల పరిధిలోని త్రిపురవరంలో ఓ గేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు మాదాసు నాగుల్ పాడి గేదె వ్యవసాయ భూమిలో గడ్డి మేస్తుండగా పిడుగుపడి మృతి చెందింది. గేదె మృతితో రూ.లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపాడు.రైతు నాగులును ప్రభుత్వం ఆదుకోవాని కోరారు.

# ఈటల సమక్షంలో భరత్ జన్మదిన వేడుకలు



**మేడ్చల్, మే 14 (నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణ భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కానుకంటి భరత్ కు ఈటల రాజేందర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం పట్టణ భారతీయ జనతా యువమోర్చా ప్రధాన కార్యదర్శి కానుకంటి భరత్ జన్మదిన సందర్భంగా పూడూరు గ్రామ శివారులోని ఈటల రాజేందర్ నివాసంలో మేడ్చల్ నియోజకవర్గం అసెంబ్లీ ఇన్చార్జి ఏనుగు సుదర్శన్ రెడ్డి తోపాట కానుకంటి భరత్ జన్మదిన వేడుకలను ఈటల రాజేందర్ సమక్షంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కానుకంటి భరత్ వంజరిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీజేవైఎం కార్యదర్శి రాఘవ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ఐటీ సెల్ కన్వీనర్ కేశవ్ రెడ్డి, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# భగీరథుడు ఆదర్శ ప్రాయుడు

## ఘనంగా భగీరథుడి జయంతి




**వనపర్తి, మే 14 (నిఘా న్యూస్):** దివి నుంచి భూమికి గంగను తీసుకువచ్చిన భగీరథుడు అందరికీ ఆదర్శప్రాయుడని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. భగీరథుడి జయంతి సందర్భంగా మంగళవారం సాగర సంఘం ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని మర్రికుంటలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొని భగీరథ విగ్రహానికి పూల మాలాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సగర సంగం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు
తదితరులు పాల్గొన్నారు.

# యువకులతో షటిల్ ఆడిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్, మే 14 (నిఘా న్యూస్):** దాదాపు నెలన్నర పాటు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం ఆటవిడుపుగా యువకులతో బ్యాట్మెంటన్ ఆడారు. కొంతమంది రాజకీయ నాయకులు, ఎమ్మెల్యేలు, పార్లమెంటు ఎన్నికల తరువాత పర్యటక కేంద్రాలకు విదేశాలకు వెళ్తున్నారు. అయితే ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాత్రం స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో తాను ఎక్కడికి వెళ్లడం లేదని నిఘా న్యూస్ తో చెప్పారు. మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం నెలరన్నర పాటు పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకునేందుకే తాను ఎక్కడికి వెళ్లడం లేదని స్పష్టం చేశారు. పార్లమెంటు ఎన్నికల ఫలితాలు తమకు అనుకూలంగా వస్తాయని స్పష్టం చేశారు.

# వైద్య విద్యలో రాణించి సేవలు అందిస్తా: కె.శిరీష




**పెబ్బేరు, మే 14 (నిఘా న్యూస్):** భవిష్యత్తులో వైద్య విద్యలో రాణించి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తానని కే. శిరీష అనే విద్యార్థిని ఆశాభావం వ్యక్తం చేసింది. వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో కే. శిరీష అనే విద్యార్థిని 461 మార్కులు సాధించి కళాశాలలో మొదటి స్థానం సంపాదించింది. వనపర్తి మండలం ఖాసీంనగర్ గ్రామంలోని కందిరీగ తండాకు చెందిన కే. శిరీష పేద గిరిజన కుటుంబంలో జన్మించింది. పట్టుదల, లక్ష్యంతో చదువుకొని కళాశాలలో మొదటి ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏ. ప్రభు లింగం, కరస్పాండెంట్ ఎండి. చాంద్ పాషా, యాజమాన్య సభ్యులు రామ్ రెడ్డి, విద్యార్థినిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డురాదని కృషి, పట్టుదల ఉంటే ఏరంగంలోనైనా రాణించవచ్చని చెప్పారు. భవిష్యత్తులో ఎంచుకున్న రంగంలో విజయం సాధించి అందరికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

## సోషల్ మీడియాలో.. కాంగ్రెస్ ప్రచారం చేసిన కార్యకర్తకు సన్మానం


### ముధోల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బోస్లే నారాయణరావు పటేల్



**ముధోల్, మే 14 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎలక్షన్ లో రాత్రింబవళ్ళు అహర్నిశలు సోషల్ మీడియా వేదికగా కష్టపడి పని చేసి పార్టీ బలోపేతానికి, అవగాహన కల్పించడంలో కృషి చేసిన మన కార్యకర్త ఎస్.కె.నజీంని ప్రత్యేకంగా అభినందించిన ముదోల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసన సభ్యులు నారాయణరావు పాటిల్ ఈ కార్యక్రమంలో ముదోల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బెజ్జంకి ముత్యం రెడ్డి,మండల నాయకులు దిగంబర్,అబ్దుల్ వాజ్,షేక్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో కాంగ్రెస్ కు భారీ మెజారిటీ ఖాయం

### జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి



**ఖమ్మం, మే 14 (నిఘా న్యూస్):** భారతదేశ దశదిశను మార్చేందుకు ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకున్న ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన రామసహాయం రఘురాం రెడ్డిని గెలిపించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల్లో ఓటు వేసిన ప్రజానీకానికి రుణపడి ఉంటామన్నారు. ఇందుకోసం రాత్రింబవళ్లు నిద్రహారాలు మాని కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల,అభిమానుల, కార్యకర్తల సేవలు మరువలేనివన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు మండుటెండను సైతం లెక్కచేయకుండా పోలింగ్లో పాల్గొన్నారంటే బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. గెలుపు కళ్లముందే కనబడుతుందని ఉమ్మడి ఖమ్మంజిల్లా చరిత్రలోనే ఎవరూ ఊహించనంత మెజారిటీతో ఆర్ఆర్ఆర్ గెలువబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. అలాగే పాలేరు నియోజకవర్గ బాధ్యుడిగా వ్యవహరించిన తనకు పాలేరులో పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఆదరించిన తీరు ఎప్పటికీ గుర్తుండిపోతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతిఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయడం జరిగిందన్నారు. వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు.

## రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీ కొట్టిన ట్రావెల్స్ బస్సు

### తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి



**అబ్దుల్లాపూర్ మెట్, మే 14 (నిఘా న్యూస్):** జాతీయ రహదారి పైన రోడ్డు దాటుతున్న వ్యక్తిని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాటసింగారం గ్రామ శివారు జాతీయ రహదారి(ఎన్ హెచ్-65) పైన చాచా ధాబా దగ్గరలో గురువారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న ఒక ట్రావెల్స్ బస్సు(ఏపి39 టిఎఫ్ 299) డ్రైవర్ బస్సును అది వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీకొట్టాడు. ఈ ఘటన లో రోడ్డు దాటుతున్న వ్యక్తికి తలకు ఇతర భాగాలకు తీవ్ర రక్త గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అదే సమయంలో అటువైపు వెళుతున్న ఓ ప్రయాణికుడు డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని అట్టి గుర్తుతెలియని మగ వ్యక్తి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రిలో భద్రపరిచి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు. గుర్తుతెలియని మగమనిషి వయసు 30 నుండి35 సం.లు , ముదురు నీలం రంగు షర్టు , నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. అతని ఎడమ చేతికి ఒక ఎరుపు రంగు, పసుపు రంగు రుమాలు (కర్చీఫ్) అతని అరచేతికి కట్టి ఉందని, ఎరుపు మరియు నీలం రంగు రబ్బర్ బ్యాండ్ , కుడి చేతికి మో చేతికి సిల్వర్ కడియం ధరించి ఉన్నట్టు తెలిపారు. ఈ వ్యక్తి గురించి సమాచారం తెలిస్తే అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ ఫోన్ నం.8712662650, ఎస్ ఐపి డి. కరుణాకర్ రెడ్డి ఫోన్ నం .8712662293 నెంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు.

## కమ్యూనిస్టులు నిత్యం ప్రజల్లో ఉంటారు

### భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎండి.జహంగీర్



**వలిగొండ, మే 14 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా నిన్నటిదాకా అలుపెరుగకుండా భువనగిరి పార్లమెంట్ కలియ తిరిగి ఎన్నికలు ముగిసిన మరుసటిరోజు కనీస విశ్రాంతి తీసుకోకుండా రైతాంగ సమస్యపై పోరుబాట పట్టిన సిపిఎం పార్టీ నుండి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎండి.జహంగీర్ ధాన్యం కొనుగోలు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారుల తీరుపై జై కేసారం గ్రామంలో చౌటుప్పల్ రెవెన్యూ జిల్లా అధికారితో మాట్లాడి రైతులకు హామీ ఇప్పించారు. సిపిఎం కు పదవులు లెక్క కాదు ఓడినా గెలిచినా ఎప్పటికి ప్రజల పక్షమే సిపిఎం సిద్ధాంతం. ఈ కార్యక్రమంలో జై కేసారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### నా గెలుపు ఖాయమైంది..

## విలేకరుల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ




**ఖమ్మం, మే 14 (నిఘా న్యూస్):** జిల్లా ప్రజలు ఎంతో చైతన్యవంతమైన వారు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేశారు ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీఆర్ఎస్ కే పడింది తాను మంచి మెజార్టీతో గెలుస్తానన్న నమ్మకం, విశ్వాసం ఉందని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో నామ మాట్లాడారు.ఏ గ్రామం వెళ్లినా కులమతాలకతీతంగా తనను ఆశీర్వదించి, మద్దతుగా నిలిచారని చెప్పారు. కేసీఆర్ రోడ్డు షో సందర్భంగా కూడా భారీగా తరలి వచ్చారని చెప్పారు. ఓటు మాత్రం సైలెంట్ గా వేశారని పేర్కొన్నారు.ఈ ఆరు నెలల కాలంలోతాగు,సాగు నీరు, కరెంట్ కోతల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, ఖచ్చితంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీఆర్ఎస్ కే పడిందని భావిస్తున్నామని తెలిపారు. ఏది ఏమైనా తమకు అనుకూలంగా మంచి ఫలితాలు వస్తాయనే గట్టి నమ్మకం ఉందని చెప్పారు. తన విజయం కోసం అహర్నిశలు రేయింబవళ్లు శ్రమించిన పార్టీ మాజీ ఎమ్మెల్యే లు, ఇంచార్జ్ లు, సీనియర్ నాయకులు, జిల్లా, మండల, గ్రామ, బూత్ స్థాయి నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు ప్రత్యేకించి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నామ పేర్కొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతామధు మాట్లాడుతూ నామ మచ్చలేని నాయకుడని, అత్యధిక మెజార్టీతో నామ గెలవ బోతున్నారని చెప్పారు.సామాజిక వర్గాలు, పార్టీలకతీతంగా నామ కు ఓట్లు వేశారని, ఆయన మంచి మెజార్టీతో గెలవబోతున్నారన్న నమ్మకం ఉందన్నారు. కేసీఆర్ మార్గదర్శకత్వంలో నామ విజయానికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోఎటువంటిఅవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి కూడా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తల్లో ఉత్తేజం నింపిన కేసీఆర్, హరీష్ రావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విలేకరుల సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఉప్పల వెంకట రమణ, కూరాకుల నాగ భూషణం, బిచ్చాల తిరు మలరావు, పగడాల నాగరాజు, ఆర్జేసీ కృష్ణ, బెల్లం వేణు గోపాల్, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన రామాలయం మాజీ చైర్మన్ పల్లపోతు


### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మల్లు నందిని



**మధిర, మే 14 (నిఘా న్యూస్):** శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయం మాజీ చైర్మన్ మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాద్ మరో 20 కుటుంబాలతో కలిసి మంగళవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని సమక్షంలో భట్టి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మల్లు నందిని వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పల్లపోతు ప్రసాద్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు వారు తెలిపారు.అనంతరం మల్లు నందిని మాట్లాడుతూ,పార్టీ కోసం పనిచేస్తున్న వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు.పార్టీలో పాత కొత్త భేదం లేకుండా అందరూ సమన్వయంతో పార్టీ కోసం కలిసి పని చేయాలన్నారు.పార్టీలో చేరిన వారిలో పబ్బతి రమేష్, జంగాల మురళి,కేతేపల్లి ఉపేందర్,ఆత్మకూరు చంద్ర శేఖర్,కేతపల్లి సరోజ,మిట్టపల్లి సీతారాములు,కతరోజు రాజ బ్రహ్మం, కె.రామారావు, కె.లక్ష్మణ్,నవీన్,వంశి,పి.కార్తీక్, కొత్తూరు రమేష్, ఎండి నజీర్, బింగి వసంత్ కుమార్, కె.సుధాకర్, కె.శ్యాంప్రసాద్ ఉన్నారు.దఈ కార్యక్రమంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా,కౌన్సిలర్ కోన ధని కుమార్,మునుగోటి వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, కర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు,శ్రీనిధి విద్యాసంస్థల చైర్మన్ అనిల్ నెహ్రూ, పారుపల్లి విజయ్,చేకూరి నాగార్జున, తన్నీరు రామకృష్ణ,టీవీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులు తప్పుగా నమోదు చేసిన పుట్టిన తేదీ

- మృతి చెందిన రైతు ఎస్ఎస్సి సర్టిఫికెట్ ప్రకారము పుట్టిన తేదీ
- అధికారుల తప్పిదం అందని రైతు బీమా
- ఆగం అయిపోయిన రైతుకుటుంబం
- కోర్టుకెక్కిన రైతు తల్లి







**పెబ్బేరు, మే 14 (నిఘా న్యూస్):** వ్యవసాయ అధికారుల తప్పిదంతో మరణించిన రైతుకు రైతు బీమా అందని సంఘటన పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో చోటుచేసుకుంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో క్షేత్రస్థాయిలో డాటా ఎంట్రీ లో తప్పులు జరగడంతో ఆ రైతు కుటుంబం ఐదు లక్షల బీమా ను కోల్పోయింది. వివరాల్లోకి వెళ్ళగా గుమ్మడం గ్రామానికి చెందిన పుల్లూరు నరోత్తం రెడ్డి (40) అనే రైతు అనారోగ్య కారణాలతో వైద్య చికిత్స పొందుతూ 29/10/2020 రోజున చనిపోయారు. చనిపోయిన రైతు పుల్లూరు నరోత్తం రెడ్డి కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉంది. రైతు, నామిని పుల్లూరు వసంతమ్మ (76) అనారోగ్యంతో మంచం పట్టి ఉంది. ఆమె మందులు, ఆలనా, పాలన చూసి వారే కరువయ్యారు. కనీసం రైతుబీమాతోనైనా తన శేష జీవితాన్ని గడుపుదాం అనుకుంటే వ్యవసాయ అధికారుల తప్పిదం వల్ల నేటికి చనిపోయిన రైతు నామినీ పుల్లూరు వసంతమ్మకు బీమా రాకపోవడంతో అనేక ఆర్థిక కష్టనష్టాలకు ఆ కుటుంబం గురైంది. గతంలో పనిచేసిన ఏ ఈ ఓ డాటా ఎంట్రీ లో రైతు పుట్టిన తేదీని 01/07/1960 వేయడంతో ఇన్సూరెన్స్ వయస్సు పరిధి దాటి పోవడంతో రెగ్యులర్గా ఇన్సూరెన్స్ పాలసీ రెన్యువల్ కాలేదు. . కానీ అతని అసలు ఎస్ఎస్సి సర్టిఫికెట్ ప్రకారం 15/06/1980 వయసు 40 సంవత్సరాలు కూడా దాటలేదు. విషయంపై పలుమార్లు వ్యవసాయ అధికారులను సంప్రదించినప్పటికీ, సరైన విధంగా స్పందించకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు న్యాయపోరాటం ప్రారంభించారు. తమకు జరిగిన అన్యాయంపై వినియోగదారుల ఫోరంలో కేసు వేయగా ఆర్గ్యుమెంట్స్ జరిగి కేసు తీర్పు దశలో ఉందని మృతుని సోదరి తెలిపారు. తక్కువ సమయంలో డాటా ఎంట్రీ చేయండని ఉన్నతాధికారుల ఆదేశించడంతో సరియైనటువంటి పరిశీలన లేకుండానే ఇన్సూరెన్స్ పాలసీలు ఇష్యూ అవుతున్నాయి. కనీసం పాలసీదారులకైనా బాండ్లు పంపిణీ చేస్తే అందులో తప్పులను వారు గుర్తించి సరిచేసుకునే అవకాశం ఉంటుంది. ఇటువంటి ఏర్పాట్లు లేకపోవడంతో ఇలాంటి పరిస్థితినీ రైతన్నలు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 60 నుండి 70 కేసులు ఉన్నాయని సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన రైతు బీమా ఆ రైతు కుటుంబానికి అందకపోవడం చాలా బాధాకరమని, అన్నదాతలు అంటున్నారు. ఈ విషయంలో తప్పు ఎవరిది, బాధ్యత ఎవరు వహిస్తారు అని, ఇటు వ్యవసాయ అధికారులు, అటు అన్నదాతలు కోర్టు తీర్పు కోసం వేచి చూస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి రైతు బీమా ఉన్నటువంటి రైతుకు ప్రతి సంవత్సరము బీమా ప్రతిని అందిస్తే తప్పులు తిరగకుండా రైతు స్థాయిలోనే పరిస్థితిని చక్కదిద్దే ఏర్పాట్లు చేయాలని అన్నదాతలు విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ అభ్యర్థి విజయం ఖాయం



### హస్తం గుర్తుకు ఓటు వేసిన ఓటర్లకు ధన్యవాదములు

**నల్లకుంట, మే 14 (నిఘా న్యూస్):** లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అండగా నిలిచిన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు అంబర్ పేట నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం నల్లకుంట శంకర్ మట్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ కట్టెల సుభాష్, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ జిబి శ్యామ్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవి రెడ్డి విజితారెడ్డి, హరినాథ్ రెడ్డి, ఎడ్ల నరేందర్ రెడ్డి, సిహెచ్ మురళీకృష్ణ ,ప్రభుదాస్, న్యాయస్థాన ఉద్యోగుల దక్షిణ భారత మాజీ అధ్యక్షుడు బి. కాంతారావు న్యాయవాది విశ్వేశ్వరరావు, బ్రాహ్మణ ఆర్యవైశ్య ఐక్యవేదిక కన్వీనర్ శ్రవణ్ కుమార్ లు మాట్లాడారు. పోలింగ్ సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి హస్తం గుర్తుకు ఓటు వేసారని తెలిపారు. ముస్లిం మైనార్టీలు వందకు వందశాతం కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలు హర్షిస్తున్నారని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ భారీ మెజార్టీతో విజయం సాధించనున్నారని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ డబుల్ డిజిట్ సీట్లను కైవసం చేసుకుని, రాహుల్ గాంధీ ప్రధాని కానున్నారని తెలిపారు.

## పేద కుటుంబానికి గ్రామస్తుల చేయూత

### మానవత్వం చాటుకున్న గ్రామస్తులు



**గంభీరావుపేట, మే 14 (నిఘా న్యూస్):** గత మూడు సంవత్సరాల క్రితం తల్లి మరణించగా, గత వారం రోజుల క్రితం తండ్రి మరణించడంతో అనాథలైన చిన్నారులకు గ్రామస్తులు ఆర్థిక చేయూత అందించారు. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన గాజులపల్లి వినోద ముత్యం భార్యాభర్తలు. గత మూడు సంవత్సరాల క్రితం తల్లి వినోద మరణించగా, తండ్రి ముత్యం గత వారం రోజుల క్రితం మరణించగా అనాథలైన ఇద్దరు చిన్నారులకు గ్రామస్తులు 36,300 రూపాయల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మనసున్న దాతలు ఎవరైనా చిన్నారులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## బస్సు ఢీకొని వ్యక్తి మృతి



**అబ్దుల్లాపూర్ మెట్, మే 14 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ పరిధిలోని బటసింగారం గ్రామ శివారులో జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న వ్యక్తిని ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో గాయాల పాలైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మంగళవారం అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం... మంగళవారం ఉదయం పది గంటల సమయంలో పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి కళానగర్, పసుమాముల గ్రామానికి చెందిన రేవెల్ల జంగయ్య (30), వృత్తి ఆటో డ్రైవర్ ఇతను బాటసింగారం గ్రామ శివారులో జాతీయ రహదారి(ఎన్ హెచ్ - 65)పైన మయూరి కాంట దగ్గర నుండి సివిఆర్ హోటల్ వైపు రోడ్డు దాటుతుండగా అదే సమయంలో హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న ఒక ట్రావెల్స్ బస్సు (ఎన్ ఎల్ 01 బి 9699) డ్రైవర్ బస్సును అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీ కొట్టాడు. ఈ ఘటనలో రోడ్డు దాటుతున్న వ్యక్తికి తలకు ఇతర భాగాలకు రక్త గాయాలైనాయి. అక్కడ ఉన్న స్థానికులు గమనించి అతనిని చికిత్స కోసం అబ్దుల్లాపూర్ మెట్ లోని మనోజ్ఞ హాస్పిటల్ లో చేర్పించగా అతను చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతిచెందాడు. మృతుడి తల్లి రేవెల్ల యాదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించిన పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

### ఆర్థిక సహాయం అందించిన దామోదర ఫౌండేషన్



**ధర్మపురి, మే 14 (నిఘా న్యూస్):** ధర్మారం మండలంలోని కొత్తూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి కొలుముల దామోదర్ యాదవ్ (ఎన్ఆర్ఐ), దామోదర్ ఫౌండేషన్ అండగా నిలిచింది.కొత్తూరు గ్రామానికి చెందిన నెరువట్ల మల్లమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. మల్లమ్మ కొడుకు నెరువట్ల వెంకటేష్ ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఆ కుటుంబానికి వైద్య ఖర్చులు,మందుల కొనుగోలు కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మల్లమ్మ కొడుకు వెంకటేష్ వారి పరిస్థితిని గ్రామ మాజీ సర్పంచ్ తాళ్ల మల్లేశం గౌడ్ కు వివరించారు.బాధితురాలు మల్లమ్మకు ఆర్థిక సహాయం చేయాలని కొత్తూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ ను మల్లేశం గౌడ్ ఫోన్ ద్వారా సమాచారం అందించారు.వెంటనే స్పందించిన దామోదర్ యాదవ్ మల్లమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయాన్ని పంపించగా, కొలుముల ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు గంగయ్య యాదవ్, తాజా మాజీ సర్పంచ్ మల్లేశం గౌడ్ మంగళవారం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు పులకొల్ల లింగమూర్తి,నేరువట్ల రమేష్, నెరువట్ల రాజయ్య,నెరువట్ల మహేందర్,నెరువట్ల శ్రీనివాస్,నెరువట్ల వెంకటేష్, ఫౌండేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## సేవలకు పర్యాయ పదం నర్సింగ్ వృత్తి

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామచంద్రయ్య




**వికారాబాద్, మే 14 (నిఘా న్యూస్):** నవజాత శిశువు భూమి మీద అడుగుపెట్టే సమయం నుండి, పురిటి నొప్పులు పడుతున్న తల్లిని ఓదారుస్తూ, వారికి భరోసా కల్పిస్తూ, వారికి అండగా ఉంటూ మనిషి పుట్టుకమొదలుకొని, గాయాలతో, తదితర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరే రోగులకు డాక్టర్ల సూచనల ప్రకారం నర్సులు అందించే సేవలు వర్ణనాతీతం.వికారాబాద్జిల్లాకేంద్రంలోనిజనరల్ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య, అధ్యక్షతన, ఆర్.ఎం.ఓ.డాక్టర్.వెంకటరమణ, నర్సింగ్గ్రేడ్ వన్ సూపరింటెండెంట్ శాంతాబాయి,నర్సింగ్ గ్రేట్ టు సూపరింటెండెంట్ అమృత, శంకరమ్మ ఆధ్వర్యంలో ప్రపంచ జాతీయ నర్సుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.కేక్కట్ చేసి ఒకరికి ఒకరు పంచుకున్నారు. నర్సుల దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆసుపత్రి వాతావరణం అంతటసందడిగా మారింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య మాట్లాడుతూ న ఆన్హెూర్సువృత్తిని ఎంపిక చేసుకున్నందుకు వారికి అభినందించారు. ఆసుపత్రిలో రోగులకు డాక్టర్లు అందించే వైద్యం ఒక ఎత్తు అయితే, తదుపరి రోగికి సేవలు అందించే నర్సుల సేవలు మరో ఎత్తు అని వారి సేవలను కొనియాడారు. నర్సింగ్ కళాశాల నర్సింగ్ విద్య అనంతరం వారు నర్సులు గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి, సేవా వారి వృత్తిగా విధులు నిర్వహిస్తారు. ఆసుపత్రిలో ఓపి విభాగానికి వచ్చిన రోగుల నుండి, భర్తీ రోగుల చికిత్స విభాగంలో భర్తీ అయినా రోగులకు డాక్టర్ల సూచనల ప్రకారం సేవలందిస్తూ, వారు డిశ్చార్జ్ అయ్యేవరకు వారి సేవలు అమోఘం అని వారి సేవలను అభినందించారు. నర్సింగ్ వృత్తి గౌరవనీయమైనదని అభివర్ణించారు. నూతనంగా నియమితులైన 55 మంది నర్సింగ్ ఆఫీసర్లకు బ్యాడ్జి సెరమణిలో భాగంగా బ్యాడ్జిలను అందించారు. వికారాబాద్ జిల్లా గ్రామీణ ప్రాంత ప్రజలతో కూడుకున్నది కావున రోగులకు ఆప్యాయతతో పలకరించి, వారి ఆరోగ్యం పై ఒకటికి రెండుసార్లు అవగాహన కల్పించి, వారి ఆరోగ్యం కుదుటపడేంత వరకు వారికి సేవలు అందిస్తూ, సహకరిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ శైలజ, పద్మ, తదితర హెడ్ నర్సులు, డాక్టర్లు, వివిధ విభాగాల వైద్య సిబ్బంది, ఆసుపత్రి వైద్య సిబ్బంది, ఏ.ఓ మొయినోద్దీన్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

గెలుపుపై ప్రధాన పార్టీల ధీమా..

# ఫలితాల కోసం వేయికళ్లతో ఎదురుచూపులు

### సికింద్రాబాద్ పార్లమెంట్ లోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా రివ్యూలు

**అంబర్ పేట్, మే 14 (నిఘా న్యూస్):** లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగియడంతో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ పార్టీల నేతలు గెలుపుపై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ సరళి తమకు అనుకూలముందని, తమ విజయం ఖాయమని ప్రధాన పార్టీలు చెబుతున్నాయి. పార్లమెంట్ నియోజక వర్గంలోని 7 అసెంబ్లీ సెగ్నెంట్లకు సంబంధించిన పోలింగ్ శాతాన్ని నేతలు అంచనా వేస్తున్నారు. అసెంబ్లీ రిజల్ట్స్ తాజా పోలింగ్ పై ఆయా పార్టీల నేతలు విశ్లేషిస్తున్నారు. మూడు పార్టీల నుండి ఎన్నికల ఇన్చార్జిలుగా వివరించిన నేతలు తమ పార్టీలకు పడిన ఓట్లుపై ఆరా తీస్తున్నారు. ప్రత్యర్థి పార్టీ కంటే ఎక్కువ ఓట్లు తమకు పడ్డాయో లేదోనని ఎన్నికల ఇన్చార్జులు, లోకల్ లీడర్లకు ఫోన్ చేసి కనుక్కుంటున్నారు. అయితే అన్ని పార్టీల స్థానిక లీడర్లు పోలింగ్ తమ పార్టీకే అనుకూలంగా జరిగిందని రిపోర్టులు ఇస్తున్నారు. అలాగే ప్రధాన పార్టీల అభ్యర్థులు మొదలు క్షేత్రస్థాయి కార్యకర్తల వరకు ఎవరికి వారు తమదైన శైలీలో అనాలసిస్ చేస్తూ తమదే విజయం అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రధాని మోడీ చరిష్మా, రామ మందిర నిర్మాణం తమకు విజయాన్ని చేకూరుస్తుందని బిజెపి నాయకులు చెబుతుండగా, ప్రభుత్వ పథకాలు, అన్ని వర్గాల ప్రజల అండదండలు ముస్లిం మైనారిటీల మద్దతుతో తాము విజయం సాధిస్తామని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు.వంద రోజుల పాలన చూసిన ప్రజలు తమకు మెజార్టీ ఇవ్వనున్నారని కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేస్తున్నది. 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో పార్టీకి బలమైన కేడర్, ఎమ్మెల్యేల బలం తమకు కలిసి వస్తుందని బిఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. స్వల్ప మెజార్టీతో బయట పడే అవకాశం ఉందని మూడు పార్టీల్లోనూ ప్రచారం జరుగుతుంది. ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు వ్యతిరేకంగా ప్రజలు ఓటు వేశారని కాంగ్రెస్ అంచనా వేస్తున్నది.కానీ నిజంగా పోలైన ఓట్లు గంపగుత్తగా ఏ పార్టీకి పడలేదని సర్వే సంస్థలు చెప్తున్నాయి.7 అసెంబ్లీ సెగ్మెంట్లలో ముఖాముఖీ పోటీ నెలకొనడంతో, స్వల్ప మెజార్టీతోనే ఏ పార్టీ అయినా గెలిచే చాన్స్ ఉందని అభిప్రాయాలు వ్యక్తం అవుతు న్నాయి. ఇదిలా ఉండగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 10,83,496మంది పురుష ఓటర్లు,10,27,808 మంది మహిళా




ఓటర్లు,120 మంది ట్రాన్స్ జెండర్ లు ఉన్నారు. ఈసారి జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 42.48 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ముషీరాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ లో 45.25, అంబర్ పేట లో 50.12, ఖైరతాబాద్ లో 49.8, జూబ్లీహిల్స్ లో 45.69, సనత్ నగర్ లో 49.41, నాంపల్లిలో 45.37, సికింద్రాబాద్ లో 53.05 పోలింగ్ శాతం నమోదు అయ్యింది. ఎన్నికల్లో పని చేయని నేతలపై అభ్యర్థులు సీరియస్ లోక్ సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన కొంతమంది నేతలు పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయలేదనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ద్వితీయ శ్రేణి నేతలుగా పేరుందిన ఆయా పార్టీల నేతలు పార్టీ అభ్యర్థుల నుండి డబ్బులు తీసుకుని తమ తమ ప్రాంతాల్లో ప్రచారం లేదనే విమర్శలు వచ్చాయి. పోలింగ్ రోజు కూడా సదరు నేతలు మొహం చాటేసినట్లు తెలిసింది. ఈ విషయాన్ని గుర్తించిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలో అభ్యర్థులు తమ మనుషులను అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పంపించి ఎన్నికల్లో పని చేయని నేతల వివరాలను తెప్పించుకున్నట్లు తెలిసింది. ఇందులో ఒకరిద్దరు కార్పొరేటర్లు కూడా ఉన్నట్లు తెలిసింది. డబ్బులు తీసుకుని, తమ కోసం పనిచేయని కార్పొరేటర్లు, ద్వితీయ శ్రేణి నేతలపై ఆయా పార్టీల అభ్యర్థులు పార్టీ అధిష్టాన వర్గాలకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఎన్నికల ఫలితాల తర్వాత సదరు నేతలపై పార్టీ అధిష్టాన వర్గాలు చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# ఐదవ రోజుకు చేరుకున్న భద్రకాళి బ్రహ్మోత్సవాలు

- భద్రకాళి ఆలయంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పూజలు
- మంగళ హారతితో హారతి పాటలు పాడిన మహిళా భక్తులు





**వరంగల్, మే 14 (నిఘా న్యూస్):** కాకతీయుల రాజధాని ఏకశిలా నగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి భద్రేశ్వరల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి నిత్యాహీనకం నిర్వహించిన తదుపరి చతుస్థానార్చన జరిపి ఉదయం అమ్మవారికి పల్లకి సేవ సాయంకాలం శేష వాహన సేవలపై అమ్మవారికి ఊరేగింపు జరిపారు. పల్లకి సేవలో సేవింపబడుతున్న అమ్మవారిని దర్శించిన వారికి సమస్త భౌగాలు సమకూరుతాయి. ప్రజలు వారికి బ్రహ్మరథం పడతారు. శేష వాహనంపై సేవింపబడుతున్న అమ్మవారిని దర్శించిన వారికి కుండలిని శక్తి జాగృతమై సకల సిద్ధులు కలుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు. కార్యక్రమాలకు హనుమకొండ జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం వారు వేదాతలు వ్యవహరించారు. విద్యారణ్య జయంతిని పురస్కరించుకొని భద్రకాళి దేవస్థానం ప్రధాన రహదారి కూడలిలోని శ్రీ విద్యారణ్యుల విగ్రహానికి పుష్ప మాల సమర్పించి విద్యారణ్య ఉత్సవాలను ప్రారంభించారు. మాలిక్ కాఫర్ దండయాత్రలో కాకతీయ సామ్రాజ్యం చిన్న భిన్నమై సనాతన ధర్మం దేశంలో పతనావస్థకు చేరుకున్న తరుణంలో విద్యారణ్యుడు ప్రజలను జాగరుకులను చేసి వెన్ను తట్టి హరిహర బుక్కరాయల ద్వారా ఆనెగొంది వద్ద విజయనగర సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసిన హైందవ సాంస్కృతిక పునరుజీవన నిర్మాణకర్త శ్రీ విద్యారణ్యులు. ఇతను వరంగల్ వాసి కావడం గర్వకారణం. నాలుగు వేదాలకు భాష్యాలు రాసిన వేద విజ్ఞానాన్ని ప్రజల ముంగిట తెచ్చి సకలజనులు దక్షిణాపతం మొదలుకొని సమస్త భారతావనిలోని ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లే విధంగా బాటలు వేసిన మహనీయులు విద్యారణ్యులు దక్షిణామ్నాయ శృంగేరి శారదా పీఠాన్ని శృంగేరి మహాసంస్థానంగా తీర్చిదిద్ది ధర్మసంస్థాపనలు శృంగేరి పీఠాన్ని మకుటాయమానంగా చేసిన మహా ఘనుడు, శృంగేరి 12వ పీఠాధిపతులు విద్యారణ్యులు. మంగళవారం నిర్వహించిన బ్రహ్మోత్సవాలలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వీరందరిని నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు దుషాలువలతో వాళ్ళను సత్కరించారు. బ్రహ్మోత్సవాలలో ఐదవ రోజైన మంగళవారం కార్యక్రమాలకు హనుమకొండ జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నాగవెల్లి సురేష్ కుమార్ నేతృత్వంలో నాయి బ్రాహ్మణ సంఘం వారు ఉత్సవ యాజమాన్యాన్ని స్వీకరించి ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయి బ్రాహ్మణ ప్రముఖులలో విశ్రాంత సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ దుగ్యాల అశోక్ కుమార్ బిజెపి రాష్ట్ర నేత సూర్య పల్లి శ్రీనివాస్ ఎలక్ట్రిసిటీ బిసి ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు కొడిపాక కుమారస్వామి కురిమిల్ల రమేష్ శ్రీరాముల రమేష్ శ్రీరాముల నరేందర్ రామోజీ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## దోస్త్ షెడ్యూల్లో మార్పు




**హైదరాబాద్, మే 14 (నిఘా న్యూస్):** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం దోస్త్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొన సాగుతోన్న విషయం తెలిసిందే. మొదట మే 15 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించగా తాజాగా దానిని మే 20 నుంచి 30తేదీకి మార్చారు. విద్యార్థులు గమనించాలని అధికారులు సూచించారు. జూన్ 3న మొదటి విడత సీట్లను కేటాయిస్తారు.

## ఎండలదృష్ట్యా బయటకు రాకండి

### ప్రజలకు వైద్యుల సూచన

**ఆదిలాబాద్,మే14(నిఘా న్యూస్):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఎండలు మండిపోతున్నాయి. వారం రోజుల నుంచి పగటి ఉష్ణోగ్రతల స్థాయి పెరిగింది. దీంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భానుడి ప్రభావంతో బయటకు రావడానికే జంకుతున్నారు. ఎండ వేడిమి తట్టుకోలేక ప్రజలు ఇళ్ల నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదు. వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటిని, ఓఆర్ఎస్ ద్రావకాన్ని, మజ్జిగను అధిక మోతాదులో తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వేడి ఎక్కువగా ఉంటోంది. ఎండలతో పాటు వడగాల్పుల ప్రభావం అధికంగా ఉండటంతో ఉదయం 11 గంటల తర్వాత ప్రధాన రహదారిపై ప్రజలు తిరగలేని పరిస్థితి ఉంది. భానుడి ప్రతాపానికి రహదారులపై జన సంచారం లేక నిర్మానుష్యంగా మారింది. చిన్న చిన్న పనిచేసే కార్మికులు వేడికి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతల పానీయాలను సేవిస్తున్నారు. ఇళ్లల్లో శీతల యంత్రాలు, కూలర్ల వినియోగం విపరీతంగా పెరిగింది.

## పల్నాడులో పోలీసుల ప్రేక్షకపాత్ర

### టిడిపికి కొమ్ము కాశారన్న అనిల్ యాదవ్

**నరసరావుపేట,మే14(నిఘా న్యూస్):** పల్నాడులో టీడీపీ అరాచకాలకు తెగబడిందని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ మండిపడ్డారు. కొందరు పోలీసులు టీడీపీ అభ్యర్థుల్లా వ్యవహరించారు.. టీడీపీ దాడులపై మేం ఫోన్లు చేసినా పోలీసులు స్పందించలేదన్నారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఓటమి అక్కసుతో టీడీపీ నేతలు దాడులకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. మాచర్లలో టీడీపీ నేతలు విధ్వంసం సృష్టించారని.. పిన్నెల్లి, ఆయన కుమారుడిపై టీడీపీ నేతలు దాడి చేశారన్నారు. పోలింగ్ బూత్ లోపలికి వెళ్లి టీడీపీ నేతలు దాడులు చేశారు. వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపిన గ్రామాలపై దాడులకు దిగారు. పల్నాడు ఎస్పీకి ఫోన్ చేసినా స్పందించలేదు పోలీసులు టీడీపీ కార్యకర్తల్లా పనిచేశారంటూ అనిల్ మండిపడ్డారు. ÷రిందరు అధికారులు టీడీపీకి కొమ్ము కాశారని గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు పోలీసులు మాకు వ్యతిరేకంగా పనిచేశారు. నన్ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. టీడీపీ అభ్యర్థులకు ఈసీ రూల్స్ వర్తించవా?‘ అంటూ గోపిరెడ్డి ప్రశ్నించారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ టైం పాస్ రాజకీయాలు

- మెదక్ పార్లమెంటు లో గులాబీ జెండా ఎగరడం ఖాయం
- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి, మే 14 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు నిచ్చి పని చేసిన ,కార్యకర్తలకు విలువైయిూన ఓటు వేసి ఎంపి అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి ఆశీర్వదించిన ప్రజలకు నాయకులకు ప్రజా ప్రతినిధులకు హృదయపూర్వక ధన్యవాదాలు - స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం భ్రమలో మాట్లాడుతుందని ఎంపి ఎన్నికల్లో అబద్ధాల కాంగ్రెస్ ప్రభుత్వం సాగనంప నున్నారని పేర్కొన్నారు. అరు గ్యారంటీల అమలులో విఫలమైన కాంగ్రెస్ పై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కు ఎంపీ ఎన్నికలో అత్యధిక ఎంపీ స్థానాలు గెలువడం ఖాయమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే, బీఆర్ఎస్ పోలింగ్ శాతం పెరుగుతుందని పేర్కొన్నారు. బి అర్ ఎస్ ఎంపి అభ్యర్థి లక్ష మెజారిటీతో గెలువనున్నారని పేర్కొన్నారు.ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ బెదిరించిన బీఆర్ఎస్ కార్యకర్తలు బెదరలేదనీ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ టైమ్ పాస్ రాజకీయాలు చేస్తుందని తెలిపారు.ప్రజల దృష్టి మళ్ళించడానికి పనికి మాలిన డైలాగ్ కొట్టి ఓ డ్రామా ఆడుతుందని ఎద్దేవా చేశారు.ప్రజలు ఓటుతో దిమ్మ తిరిగే సమాధానం చెప్పినారని పేర్కొన్నారు. రాష్ట్రంలో బి అర్ ఎస్ పార్టీ అధిక ఎంపి సీట్లు గెలువ నున్నాదని తెలిపారు. కేంద్రంలో పార్లమెంట్ లో రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటం చేయ నున్నారని పేర్కొన్నారు.

# నిజామాబాద్ సీటు మాదే

### కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి

**నిజామాబాద్,మే14(నిఘా న్యూస్):** నిజామాబాద్ పార్లమెంట్ లో కాంగ్రెస్ గెలువ బోతుందని కాంగ్రెస్ నేతలు అన్నారు. లక్షా 30 వేల మెజారిటీ తో జీవన్ రెడ్డి గెలుపు ఖాయమని, కాంగ్రెస్ కు ఓటు వేసిన ప్రజలకు ధన్య వాదాలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సరళి పై.. కాంగ్రెస్ నేతల మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఆశించిన స్థాయిలో ఓటింగ్ జరిగిందన్నారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి వరం. అభ్యర్థి మంచి తనం మనకు ప్లస్ పాయింట్ అని వారు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్. నాయకులు బీజేపీ తో కుమ్మక్కయ్యారు. క్రాస్ ఓటింగ్ కు పాల్పడ్డ. ప్రజలు మాకు ఓటు వేశారన్నారు. అనంతరం పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ గెలుపు బాట లో ఉందని పోలింగ్ సరళి బట్టి తెలుస్తుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు నా గెలుపు కోసం కృషి చేశారని, బీజేపీ మతతత్వ పార్టీ అని ఆయన ఆరోపించారు. రాజకీయ లబ్ది కోసం మత విద్వేషాలు రెచ్చగొట్టి బీజేపీ నేతలు ముందుకు వెళ్లారని జీవన్ రెడ్డి అన్నారు. బీజేపీ నేతలు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎన్నికలు శాంతి యుతంగా జరిగాయని, మత సామరస్యానికి ప్రతీకగా నిజామాబాద్ నిలిచిందన్నారు. చక్కెర కర్మాగారం పున ప్రారంభానికి ప్రభుత్వం చిత్త శుద్ధి నీ ప్రజలు గుర్తించారని, సమిష్టి నాయకత్వం వల్లే విజయం వరించబోతుందని ఆయన పేర్కొన్నారు.

# ముందు జాగ్రత్తలే మేలు

### అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన ముఖ్యం

**హైదరాబాద్,మే14(నిఘా న్యూస్):** వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. దీనికి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఒక కారణమైతే.. అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉన్నా సమాచారం ఇవ్వడంలో ఆలస్యం కారణంగా మవడం భారీ నష్టం సంభవిస్తోంది. గోదాములు, నివాస గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, చిన్న పరిశ్రమల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. పాఠశాలలు, ఆసుపత్రులు, షాపింగ్‌మాల్స్, గోదాములు, తాత్కాలిక పందిర్లలో ఎక్కువ ప్రమాదాలు విద్యుదాఘాతంతో జరిగే అవకాశం ఉంది. పాఠశాలలు, షాపింగ్‌మాల్స్, ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు క్షేమంగా తప్పించుకునేందుకు వీలుగా చర్యలు తీసుకుని, అందరికీ కనిపించే ప్రదేశంలో ఉంచాలన్నారు. అధిక విద్యుత్తు వాడుతున్న పరిశ్రమలు వందల్లోనే ఉన్నాయి. వేసవిలో పరిశ్రమల్లో అజాగ్రత్త వహిస్తే భారీగా నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. ఇలాంటి సమయంలో మంటలు వ్యాపించకుండా జాగ్రత్త పడితే ప్రమాదాన్ని అరికట్టే అవకాశం ఉంటుందని అగ్నిమాపక అధికారులు అన్నారు. ఈ వేసవిలో ఆయా సంస్థలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదకరమైన వస్తువులు, రసాయనాలు, త్వరగా మండే స్వభావం ఉన్న పరిశ్రమలు తప్పని సరిగా జనావాసాలకు దూరంగా పారిశ్రామిక ప్రాంతాల్లో మాత్రమే స్థాపించాలి.

పరిశ్రమల్లో యంత్రాలకు, సరకు, ముడి సరకు నిల్వలను వేర్వేరు గదుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు అగ్ని కీలలు పరిశ్రమ మొత్తం వ్యాపించక ముందే పొగను గుర్తించి హెచ్చరించే పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. నిప్పును గుర్తించగానే ఇతర కార్మికులను హెచ్చరించేందుకు అలారం అందుబాటులో ఉంది. పరిశ్రమలో కప్పుల నుంచి నీటి జల్లులు కురిపించే పరికరాలు లభిస్తున్నాయి. వీటితో పాటు అత్యాధునిక సాంకేతిక సాధనాలతో ప్రమాదాలను అరికట్టవచ్చిన అన్నారు. ఆయా పరిశ్రమలు లేదా సంస్థలు ఎండా కాలంలో ప్రమాదాల నివారణకు తగినంత నీరు, అగ్నిమాపక సాధనాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

## ఉపాధి కోసం వలసబాట

### పట్టణాల్లో భవన కార్మిక కూలీలుగా జీవనం

### హోటళ్లు, పెట్రోల్ బంకుల్లో వెట్టిచాకిరీ

**విజయనగరం,మే14(నిఘా న్యూస్):** జిల్లాలో వలసల నివారణకు తగిన చర్యలు తీసుకోక పోవడంతో ఉపాధి కోసం అనేక కుటుంబాలు ఊరొదిలి వెళ్లారు. ఇల్లు గడవక అనేక కుటుంబాలు పొట్టచేత పట్టుకుని పట్టణాలకు వలసపోయాయి. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన పిల్లలను ఇళ్లకు కాపలా పెట్టి, ఉపాధి కోసం ఊరి వదిలిపోతున్న కుటుంబాలు ఇప్పుడు కరోనా దెబ్బతీ మళ్లీ సొంతూళ్లకు రావడం పెరుగుతున్నాయి. వీరు ఇప్పుడు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. గతేడాది ఇలాగే వెళ్లిన వారు తిరిగి ఊళ్లకు చేరారు. మధ్యలో మళ్లీ ఉపాధి కోసం పట్టణాలకు చేరారు. తిరిగి సెకండ్‌వేవ్‌తో ఇప్పుడు సొంతూళ్లకు చేరుతున్న వారు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. హామీ పథకం అమల్లో ఉన్నా తగిన ఆదరణ లేక జిల్లాకు వలసల బెడద పట్టుకుంది. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు వంటి పట్టణాల్లో పనుల కోసం వెళ్లి, అక్కడ భవన నిర్మాణ కార్మికులుగానో, ఇటుకల తయారీ బట్టీల్లోనో, ఇతర పనుల్లో కూలీలుగా పనిచేసేవారు. ఇలా జిల్లాలో ఏ మూలకు వెళ్లినా వలస బాధితులు తారసపడుతూనే ఉంటారు. ÷ూష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాల్లో విజయనగరం ఒకటి. వర్షపాతం బాగానే ఉన్నా, సాగునీటి ప్రాజెక్టులు లేక జిల్లాలో వ్యవసాయ పనులు రోజురోజుకు కనుమరుగవు తున్నాయి. మరోవైపు వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడం, పంట భూములన్నీ రియల్‌ఎస్టేట్‌గా మారిపోవడంతో వ్యవసాయాధారిత జిల్లాగా పేరొందిన విజయనగరం ప్రస్తుతం వలసల జిల్లాగా మారి పోయింది. దీనికి తోడు జిల్లాలో జ్యూట్, ఫెర్రోఎల్లాయిస్ పరిశ్రమలు మూతబడి వేలాది కార్మికకుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ నేపథ్యం లోనే జిల్లాలో గజపతినగరం, మెంటాడ, దత్తిరాజేరు, బాడంగి, తెర్లాం మండలాల్లో అత్యధిక కుటుంబాలు ఏటా వలస పోతున్నాయి. ఏడాదిలో ఆరేడు నెలలు పనులు చేసి, నాలుగు రూపాయలు పోగేసుకుని సొంత ఊళ్లకు రావడం పరిపాటిగా మారింది. కొంతమంది అక్కడే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒక్క మైదాన ప్రాంతాలే కాదు. ఇటీవల ఉపాధి లేక ఏజెన్సీలోనూ వలసలు పెరిగాయి. అయితే కరోనా ఇప్పుడు వారి జీవితాల్లో తీరని వేదన మిగిల్చింది. పనులున్న చోట కరోనా కారణంగా లాక్‌డౌనవ్‌లు, కర్ఫ్యూలతో తిరిగి ఊళ్లకు చేరుతున్నారు. డిగ్రీలు, పీజీలు చేసిన గిరిజన యువతకు ఉద్యోగావకాశాలు లేకపోవడంతో పట్టణాలకు వలసపోయి హోటళ్లలో వెయిటర్లు గానూ, క్లీనింగ్ బారులగానూ పనులు చేసేవారు. కొన్నిసార్లు అక్కడ జరిగిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయి కన్నవారికి అనాథలుగా మార్చేస్తున్న ఘటనలు ఉన్నాయి. విజయనగరం జిల్లాలోని ఏ గ్రామానికి వెళ్లినా వలస బాధితుల దయనీయ గాథలు వినిపిస్తారు. ఊరిలో వృత్తి పనిలేక ఉపాధి దొరక్క వలస పోతున్నారని, అక్కడ ఆరేడు మాసాలు మట్టి పనులు చేసి, కొద్దిగా డబ్బులు కూడబెట్టుకొని ఊరికి తిరిగి రావడం గ్రామంలో ఆనవాయితీ. ఉపాదిహామీ పథకం ద్వారా ఒక కుటుంబానికి ఏడాదికి కూడా కనీస వేతనం అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలోనే జిల్లాలో రోజురోజుకీ వలసలు పెరుగుతున్నాయి. ఎక్కువమంది గ్రామంలో పని దొరక్క వలస పోతున్నారు.

## ఎండలతో ఉపాధి కూలీల్లో అనారోగ్యం

### పనిప్రాంతాల్లో కనీస సౌకర్యాలు మృగ్యం

**విజయవాడ,మే14(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లోనూ ఎండలు తారెత్తిస్తున్నాయి. వడగాలులు ఉధృతంగా వీస్తున్నాయి. వేసవి తీవ్రత, వడగాల్పులతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. ఇటీవల అక్కడక్కడా జల్లులు కురిశాయి. అయినా చాలాప్రాంతాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి. ప్రజలు ఇప్పుడు ఎండలతో ఇంటినుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఉపాధి హామీ కార్మికులు ఎండలోనే పనులు చేస్తూ శ్రమను స్వేదంగా చిందిస్తున్నారు. వ్యవసాయ కార్మికుల వలసలను నివారించేందుకు వీలుగా ఈ ఏడాది వారికి కనీస పనిదినాలను కల్పించాలన్న లక్ష్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నా ప్రత్యేక వసతులేమీ కల్పించడం లేదు. కూలీల రక్షణ చర్యలు తగిన రీతిలో లేవు. ప్రధానంగా మెడికల్ కిట్లు అందుబాటులో లేవు. ఎవరైనా ప్రమాదానికి గురైనా, వేసవి తీవ్రతకు పడిపోయినా ప్రథమ చికిత్స చేసేందుకు తగిన జాగ్రత్తల్లేవు. పంట కాల్వల పనులు ఎక్కువగా చేయిస్తున్నారు. కరోనా కూడా భయపెడుతోంది. మళ్లీ ఎండలో వెళ్లి ఎండలో పనులకు రావడం కష్టంగా ఉందని కూడా కూలీలు వాపోతున్నారు. అధికారులు ఇచ్చే కొలతల ప్రకారం పనులు చేయడం కష్టంగా ఉంది. పలుగులతో కాల్వలను తవ్వేందుకు ప్రయత్నించగా చాలా మంది మహిళా కూలీలు చేతులు బొబ్బలు ఎక్కుతున్నాయి. ఎండ తీవ్రతకు పలుగులు కూడా కాలిపోతున్నాయని మధ్యాహ్నం మూడు గంటల సమయంలో వీటిని పట్టుకుని తవ్వకాలు నిర్వహించలేకపోతున్నామని మహిళా కూలీలు వాపోతున్నారు. మజ్జిగ, మంచినీళ్ల పంపిణీ అంతంత మాత్రంగానే ఉంది. తాగునీటిని కార్మికులు వారి ఇళ్ల నుంచే తీసుకువెళ్తున్నారు. వేతనాలు ప్రతి రెండు వారాలకు ఒకసారి చెల్లించాల్సి ఉండగా ఆరేడు వారాలకు కూడా కొన్ని ప్రాంతాల్లో వేతనాలు రావడం లేదని కార్మికులు చెబుతున్నారు. పనులు జరిగే ప్రదేశాల్లో విశ్రాంతి కోసం టెంట్లు వేయాలన్న నిబంధనలు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వడదెబ్బ తగిలి ఉపాధి కూలి మృతి చెందినా కనీస సౌకర్యాల కల్పనలో జిల్లా యంత్రాంగం పట్టించు కోవడం లేదు. ఉపాధి కూలీల రక్షణ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

## మేడిపల్లి ఘట్కేసర్ మండలంలో...

### చెరువులు నాలా స్థలాల..

# బహిరంగ వేలం..?



పీర్జాదిగూడ పెద్ద చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో అక్రమనిర్మాణలను కూల్చిన ఇరిగేషన్ అధికారులు (ఫైల్)



పీర్జాదిగూడ పెద్ద చెరువులో గతంలో కూల్చిన అక్రమనిర్మాణలకు తోడుగా వెలిసిన మరో అక్రమ నిర్మాణం



హైకోర్టు బృందానికి చెరువులు నాలాల కబ్జాల వివరాలను అందజేసిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి (ఫైల్)

- అందిన కాడికి కబ్జాదారులకు అమ్ముకుంటున్న ఇరిగేషన్ ఏఇ
- అవినీతి సొమ్మును మునిసిపల్ రెవెన్యూ అధికారులకు పంచుతున్న వైనం
- చెరువు స్థలాలలో బోగస్ ఇంటి నంబర్లకు మునిసిపల్ సహకారం
- అండగా నిలుస్తున్న రెవెన్యూ యంత్రాంగం
- పీర్జాదిగూడ పెద్దచెరువులో కబ్జాల కలకలం
- హైకోర్టు ఆదేశాలున్నా ఆగని కబ్జాలు

**హైదరాబాద్, మే14 (నిఘా న్యూస్):** మేడిపల్లి ఘట్కేసర్ మండలాలలో చెరువులు నాలాలను కబ్జా చేసేందుకు ఇరిగేషన్ అధికారులు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయల విలువచేసే చెరువులో నాళాలను కబ్జాదారులకు అప్పజెప్పిన ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ 100 కోట్లకు పడగెత్తినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. తనకు లేని అధికారంతో బోగస్ ఎన్ ఓ సి పత్రాలను జారీ చేస్తూ, చెరువు స్థలాలలో ఇండ్ల నిర్మాణానికి మునిసిపల్ అధికారులు అనుమతులు జారీ చేసేందుకు అవసరమైన పత్రాలను జారీ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇరిగేషన్ శాఖలో ఉన్నతాధికారుల దర్శకత్వంలోనే సదరు అసిస్టెంట్ ఇంజనీర్ కోట్లది రూపాయలు చెరువు స్థలాలను బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల కబ్జాలకు సహకరిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. సదరు అధికారి పనితీరుకు మత్తు తునకగా పీర్జాది కూడా పెద్ద చెరువులో గతంలో అక్రమ నిర్మాణం అని కూల్చివేశారు. ముడుపులు ముచ్చడంతో కూల్చివేసిన స్థలంలో నిర్మాణంతో పాటు దాని పక్కనే మరో భవన నిర్మాణం చేపట్టిన అధికారుల మౌనం వెనుక హిందీ లక్ష రూపాయలు చేతులు మారాయి అన్నది చర్చనీ అంశంగా మారింది. ఈ వ్యవహారంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి మేడిపల్లి ఘట్కేసర్ మండలాలలో ఇరిగేషన్ ఏఈ అవినీతి భాగోతాలపై విచారణ జరిపించి తక్షణమే తగు చర్యలను తీసుకోవాలని చెరువు నాలా స్థలాలను కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద చెరువు ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లోపంతో చెరువు ఏఫ్టిఎల్, బఫర్ జోన్ భూమిలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. సహజ నీటి వనరుల ఆక్రమణల వల్లే పీర్జాదిగూడ ప్రజలు బీభత్సమైన వరదల్లో చిక్కుకొవడానికి సాక్షంగా నిలిచారు. వరదల సమయంలో చెరువు సమీపంలో ప్రజలు చిక్కుకొని బిక్కుబిక్కు మంటూ గడిపిన క్షణాలను నేటికీ మర్చిపోలేక పోతున్నారు.

అధికారుల ఉదాసీనత, ప్రజా ప్రతినిధులు, నాయకుల స్వార్ధం వెరిసి రోజుకింత కుచించుకుపోతుంది. చెరువులను రక్షించాల్సిన వారే భక్షనకు అధ్యం పోస్తుంటే ఇలాంటి కబ్జాలు, అక్రమ నిర్మాణాలు పునరావృత్తం అవుతూనే ఉంటాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

26వ డివిజన్ శంకర్ నగర్ లో గతంలో చెరువు ఏఫ్టిఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను చేపడుతున్నట్లు స్థానికులు, ప్రజా సంఘాలు, అధికారులకు ఫిర్యాదులు చేయడంతో స్పందించిన ఇరిగేషన్ అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చారు. గతంలో ఇదే పెద్ద చెరువు భూమిలో కబ్జాలకు పాల్పడుతున్నట్లు తెలవడంతో వారిపై గతంలో కేసు కూడా నమోదు చేసారు. అటు తరువాత ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో అక్రమార్కులు ప్రజా ప్రతినిధుల అండతో బరితెగిస్తున్నారు. అధికారపార్టీ ఉన్నాం తమకేంటి భయం అన్నట్లు ఎలాంటి జంకు బొంకు లేకుండా చెరువులను చేరబట్టెందుకు విజృంభిస్తున్నారు. రాత్రి సమయంలో మట్టి పోయిస్తూ అడ్డగోలుగా కబ్జా చేస్తూ ఇల్లు కట్టిస్తూ అమ్ముకొని సొమ్ము చేసుకుంతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చెరువు శిఖం భూమి,చెరువు భూమిలో నిర్మాణాలు చేపట్టి విక్రయిస్తున్నా ఇరిగేషన్, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు తమకేమి పట్టనట్టు వ్యవహారిస్తుండటంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

విలేజ్ నక్ష ప్రకారం పెద్ద చెరువు విస్తీర్ణం 34.11ఎకరాలు ఉండగా ప్రస్తుతం అక్రమార్కుల వల్ల సగం చెరువు మిగిలిందని ఇప్ప టికి చర్యలు చేపట్టక పోతే ఉన్న చెరువు కూడా మిగలదంటూ అధికా రులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం తీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు. గత ప్రభుత్వంలో పీర్జాదిగూడ పెద్ద చెరువు సుమారు రూ.15 కోట్లతో రిటర్నింగ్ వాల్, ఆహ్లాధాకరమైన వాతావరణంతో సుందరంగా తీర్చిదిద్ది మినీ ట్యాంక్ బండ్ మాదిరి అభివృద్ధి చేస్తే ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో అధికార పార్టీ అండతో సహజ వనరులను దోచుకోవడానికి కొందరు అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు తెరలేపడం సర్వత్రా విమర్శలకు తావిస్తుంది.

### హైకోర్టుకు నివేదిక సమర్పించిన అధికారుల బృందం

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో చెరువులు కుంటలు నాలాల కబ్జాలపై రాష్ట్ర హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాటి సంరక్షణ,అభివృద్ధి, పురోగతిపై అధ్యాయనానికి డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా గాడి ప్రవీణ్ కుమార్ రెవెన్యూ ప్రభుత్వ ప్లీడర్ టి శ్రీకాంత్ రెడ్డి నేతృత్వం లోని కమిటీ సభ్యుల బృందంతో కూడిన కమిటీని నియమించింది. ఈ క్రమంలోనే ఈ బృందం అన్ని ప్రాంతాలతో పాటు పీర్జాదిగూడ పెద్ద చెరువు సందర్శించి క్షేత్ర స్థాయిలో పరిశీలించి పెద్ద చెరువు సుందరీకరణ పై హర్షం వ్యక్తం చేస్తూ చెరువు విస్తీర్ణం, ఆక్రమణలపై వివరాలు సేకరించి నివేదికను న్యాయస్థానానికి సమర్పించింది. అధికారుల బృందం నివేదిక న్యాయస్థానంలో ఉండగానే కబ్జా దారులు బరితెగించి అక్రమనలకు పాల్పడుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## విశాఖలోనే జగన్ ప్రమాణ స్వీకారం



**విశాఖపట్నం, మే 14 (నిఘా న్యూస్):** విశాఖలోనే వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని రెండు మూడు రోజుల్లో తేదీ చెబుతామని మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. విశాఖలో వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ తో కలిసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాన్ జోరు గా వీచిందని వైసిపి భారీ మెజారిటీతో మరోసారి చరిత్ర సృష్టించబోతుందని తెలిపారు.

## ప్రపంచ సైక్లింగ్ ఛాంపియన్ షిప్‌లో దేవాన్ష్ రెడ్డి

- పుట్టిన పులిగిల్ల గ్రామానికే గర్వకారణం
- ఎల్లలు దాటిన తెలుగు తేజం ఘనత
- స్పిరిట్ ఆఫ్ ది స్కూల్ అవార్డు పొందిన దేవాన్ష్





**భువనగిరి, మే 14(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన కోలన్ కమలాకర్- జ్యోతి రెడ్డి వృత్తి రీత్యా ఐర్లాండ్ లో స్థిరపడ్డారు. వారి కుమారుడు కోలన్ దేవాన్ష్ రెడ్డి 2024 యుసిఐబిఎంఎక్స్ రేసింగ్ యుసిఐ ప్రపంచ సైక్లింగ్ ఛాంపియన్షిప్ రాక్ హిల్, సౌత్ కరోలినా, యూ ఎస్ ఏ లో 2024 మే పన్నెండు నుండి పద్దెనిమిది వరకు జరుగుచున్న పోటిలో వరుసగా రెండవ సారి స్థానం సంపాదించాడు. సరుకు కరుకు ఉన్నవాళ్ళ క్రీడ ,మెరుపు వేగంతో సైకిల్ తొక్కాలంటే సత్తావున్న వారికే సాధ్యం పిక్కబలంతో పాటు దండిగా గుండె బలంతో దూసుకెళ్తున్న వండర్ బాయ్ రెండవసారి ప్రపంచ చాంపియన్షిప్‌లో పేరు నిలుపుకోవటం అది ఒక దేవాన్ష్ రెడ్డి కే సాధ్యమైందని ఇలాంటి సైక్లింగ్ క్రీడలు భారత్‌లో కూడ అవకాశం కల్పించాలని పలువురు క్రీడాభిమానులు కోరారు. ఈ సందర్భంగా దేవాన్ష్ మాట్లాడుతూ నా కృషికి ప్రొత్సహం అందించిన అమ్మనాన్న లకు గురువులకు, శ్రేయోభిలశులకు దన్యవాదములు తెలిపారు. 2023 జూన్‌లో ప్రాథమిక విద్య పూర్తి చేసి స్కూల్ గ్రాట్యుయేషన్ సెలెబ్రేషన్స్ సందర్భంగా ఎనిమిది సంవత్సరాలకు గాను విద్య, క్రీడలు, కైండ్నెస్ సోషల్ సర్వీస్, క్రమశిక్షణలో మంచి ప్రతిభ కనబరిచినందుకు గాను మొత్తం బ్యాచ్‌లో ఉత్తమ విద్యార్థిగా గుర్తించి స్పిరిట్ ఆఫ్ ధి స్కూల్ అవార్డ్‌ను బహుకరించారు. అంతర్జాల మాధ్యమాల ద్వారా విశయం తెలుసుకున్న పులిగిల్ల ప్రజలంతా ఆనందముతో స్వీట్లు పంచుకొని దేవాన్ష్ రెడ్డికి అభినందనలు తెలిపారు. చిన్న వయసులోనే సైక్లింగ్ లో సత్తా చాటుతూ విశ్వ ప్రపంచంలో గొప్పపేరు తెచ్చిన చిన్నారి కోలన్ దేవాన్ష్ రెడ్డికి, వాకిటి రామ్ రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. ఉన్నతాశయంతో కుమారునికి ఉజ్వల భవిష్యత్ అందిస్తూ పుణ్య పులిగిల్ల పేరును ప్రపంచ వ్యాప్తంగా వినిపించి, నేటి యువతీ యువకులకు ఆదర్శముగా నిలుస్తున్న కోలన్ కమలాకర్ రెడ్డి జ్యోతి దంపతులకు, కుటుంబ సభ్యులకు చేయూత ఫౌండేషన్ చెర్మన్ వాకిటి రామ్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలియచేశారు. బంధుమిత్రులు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## కుక్క కాటుకు పసి ప్రాణం బలి



**తాండూరు, మే 14 (నిఘా న్యూస్)** కుక్క కాటుకు 5 నెలల పసి పాప మృతి చెందిన సంఘటన తాండూరు మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన దత్తు లావణ్య దంపతులు జీవన ఉపాధి కోసం తాండూరు మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామ పరిధిలోని బసవేశ్వర నగర్ లోని సంగం కలాన్ గ్రామానికి చెందిన జి నాగభూషణం కు చెందిన నాపరాతి పాలిషింగ్ యూనిట్లో కార్మికులుగా పనులు చేస్తున్నారు. అయితే గత ఐదు నెలల క్రితం పైన సూచించిన దంపతులు బాలుడు (సాయినాథ్) కు జన్మనిచ్చారు. మంగళవారం ఉదయం దత్తు నాపరాతి పాలిష్ యూనిట్లో పనులు చేస్తుండగా, వారి సతీమణి నిత్యావసరాల కోసం బయటికి వెళ్లారు. ఇంతలో పాలిష్ యూనిట్ యజమానికి చెందిన పెంపుడు కుక్క ఇంట్లోకి వెళ్లి ఐదు నెలల పసిపాప సాయినాథ్ పై దాడి చేసి కరిచి వేసింది. పసిపాప కేకలకు కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకునేసరికి పసిపాప సాయినాథ్ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు దుఃఖ సముద్రంలో మునిగిపోయారు. ఆ ప్రాంత ప్రజలంతా అయ్యో పాపం పసిపాప మృతి అంటూ దుఃఖాన్ని దిమింగలేక ఏడ్చారు.పాపను బలిగొన్న కుక్కను చంపేశారు.

## గోరంటాలలో ఎల్లమ్మ సిద్ధోగం ఉత్సవాలు

### ప్రత్యేక పూజలు చేసిన కేటీఆర్





గంభీరావుపేట మే 14 (నిఘా న్యూస్): గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్, టెస్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు లు ఎల్లమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. వీరి వెంట జెడ్పిటిసి కొమిరిశెట్టి విజయ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్ శేఖర్ గౌడ్ తో పాటు నాయకులు, గౌడ సంఘం కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి పౌరసత్వాన్ని...

# మమతా బెనర్జీ అడ్డుకోలేరు

**ఇప్పటికే 270 సీట్లు గెలిచాం**

**400 సీట్లు లక్ష్యం కోసం పోరాడుతున్నాం**

**బెంగాల్ ప్రచారంలో అమిత్ షా వెల్లడి**



**న్యూఢిల్లీ, మే14(నిఘా న్యూస్):** లోక్‌సభ ఎన్నికల్లో మోదీ ఇప్పటికే 270 సీట్లు గెలిచినట్టు తాను చెప్పగలనని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా అన్నారు. నాలుగు దశల్లో అవసరమైన సీట్లు గెలిబోతున్నామని అన్నారు. 400కు పైగా సీట్లలో గెలుపు సాధించడమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో తాము పోరాడుతున్నామని పశ్చిమబెంగాల్లోని బాంగావ్‌లో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ చెప్పారు. ఇంతవరకూ నాలుగు విడతల పోలింగ్ పూర్తయింది. 380 సీట్లకు ఎన్నికలు జరిగాయి. బెంగాల్‌లో కూడా 18 సీట్లకు ఎన్నికలు పూర్తయ్యాయి. 380 సీట్లలో ప్రధాని మోదీ 270 సీట్లు గెలుచుకోవడం ద్వారా సంపూర్ణ మెజారిటీని సాధించారని నేను కచ్చితంగా చెప్పగలను. 400కు పైగా సీట్లు గెలుచుకోవడమే మా లక్ష్యం అని అమిత్‌షా అన్నారు. సీఏఏపై మమతా బెనర్జీ అపోహలు వ్యాప్తి చేస్తున్నారని, ఈ చట్టం కింద మతువా తెగల వారు పౌరసత్వం పొందుతారని ఆయన హామీ ఇచ్చారు. సీఏఏ కేంద్ర ప్రభుత్వ చట్టమైనందున దానిని అమలు కాకుండా మమతా బెనర్జీ ఎంతమాత్రం అడ్డుకోలేరని స్పష్టం చేశారు. శరణార్థులైన సోదరులకు దేశ పౌరసత్వం లభించకుండా ఈ ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదన్నారు. ఇది మోదీ ఇచ్చిన వాగ్దానమని గుర్తుచేశారు. పౌరసత్వం అనేది కేంద్ర ప్రభుత్వానికి ఉన్న విశిష్ఠ అధికారమే కానీ, రాష్ట్ర ప్రభుత్వాలది కాదనే విషయం మమతా బెనర్జీ గుర్తుంచుకోవాలన్నారు.

## విలువలు లేని వ్యక్తి రేవంత్ : ఈటల



**నాంపల్లి, మే 14 (నిఘా న్యూస్):** ప్రజాస్వామ్యంలో విలువలు లేని వ్యక్తి రేవంత్ రెడ్డి అని బిజేపీ మల్కాజిగిరి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం నాంపల్లిలోని ఆ పార్టీ స్టేట్ ఆఫీస్లో ఈటల మాట్లాడారు. ఈసారి భిన్నంగా పోలింగ్ జరిగిందని, నిశ్శబ్ద విప్లవం ఫలితం జూన్ 4న తెలుస్తుందన్నారు. మోదీ పాలనలోనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావించారన్నారు. బిజేపీకి ఓటేసిన వాళ్లకు థ్యాంక్స్ చెప్పారు. బిజేపీ ఊహించని రీతిలో ఫలితాలు సాధించనుందన్నారు.

## సంగారెడ్డిలో మెజారిటీ రాకపోతే...

# రాజకీయాల నుండి తప్పుకుంటాను: జగ్గారెడ్డి

- రిపేరులో డా. లక్ష్మణ్ పొలిటికల్ చిప్
- అబద్ధాలు ఆడటంలో ఇంటర్నేషనల్ మోసగాళ్ళు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లు సుస్థిరంగా ఉంటుంది
- బిఆర్ఎస్ బిజెపి ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారు
- కేసీఆర్ పరిపూర్ణత కల్గిన నాయకుడు
- టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి




**సంగారెడ్డి, మే 14(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణ మెజార్టీ ఉందని ఐదేళ్ళు ఖచ్చితంగా పని చేస్తుందని టిపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం గాంధీ భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో రాజకీయ సంక్షో భం రానున్నాదని బిజెపి రాజ్య సభ సభ్యుడు డా.లక్ష్మన్ మాట్లాడటం పై స్పందించారు. దేశంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక బిజెపి ప్రధాని నరేంద్ర మోదీ తన అసమర్థతను చాటు కున్నారని తెలి పారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 65మంది ఎమ్మెల్యేలతో మెజార్టీతో ప్రభుత్వం ఉన్నదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఐదేళ్లు కచ్చితంగా పని చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మాజీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయంగా పరిపూర్ణ మైన నాయకుడని అతనికి కాంగ్రెస్ పార్టీలో విలీనం కావాల్సిన అవసరం లేదని తెలిపారు. ఎమ్మెల్యే కొన్ని సందర్భాల్లో మనసు మార్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వంలోకి చేరవచ్చు నని పేర్కొన్నారు.20 మంది ఎమ్మెల్యే లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్యే లు వస్తె ఇంకా మెజారిటీ పెరుగు తందని తెలియక బిజెపి నాయకులు మాట్లాడటం వారి అవివేకం అన్నారు. అందుకే డా. లక్ష్మన్ పొలిటికల్ చిప్ దొబ్బిందని, అందుకు రిపేర్ అవసరమని తెలిపారు. బిజెపి పార్టీ ఎమ్మెల్యే కాంగ్రెస్ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి ఐదు మంది కాంగ్రెస్ లో చేరిన మెజార్టీ ఎమ్మెల్యేలు ప్రభుత్వంలో ఉట్టరాని పేర్కొన్నారు. ఏక్కడ సంక్షోభం రాదని అన్నారు. దేశ ప్రజలకు వేదేశి నల్లధనం తెచ్చి ప్రతి ఒక్కరి అకౌఓట్ లో 15 లక్షలు వేస్తామని మోసం చేసిందని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించలేని బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ విమర్శ%శీ%చడం సరికాదని అన్నారు. లక్ష్మన్ వాటిపై దృష్టి పెట్టాలని తెలిపారు. రైతు రుణమాఫీ కచ్చితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తుందని అన్నారు.10 ఏండ్లు కేసీఆర్ ప్రభుత్వం లక్ష రుణమాఫీ చేయలేదని.ఐదు నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో నాలుగు హామీలు అమలు చేసిందని అన్నారు. మహాలక్ష్మి పథకం త్వరలోనే అమలు చేస్తుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఖజానా మొత్తం ఫినైల్ తో కడిగి నట్టు కడుక్కొని పోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉట్టు%శీ%దని తెలిపారు. రాష్ట్రంలో ఖచ్చితంగా 12 పార్లమెంట్ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలువ నున్నదని పేర్కొన్నారు. బిజెపి దేవుణ్ణి అడ్డం పెట్టు కొని రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. దేవుళ్ళను అందరి ఆదరిస్తారని పేర్కొన్నారు. బిజెపి నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ ను

# బలి పశువును చేసిన బిఆర్ఎస్

- బీజేపీతో బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం
- అసెంబ్లీ ఎన్నికల ఫలితమే రిపీట్ కాబోతుంది
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి




**వనపర్తి, మే14 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికలకు జరిగిన పోరులో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను బిఆర్ఎస్ నాయకులు బలిపశువును చేశారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నంది హిల్స్ లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో నియంత పాలనను అంతం చేయడం కోసం సేవ్ వనపర్తి నినాదంతో ప్రజలను చైతన్యం చేశామని, పార్లమెంటు ఎన్నికల్లోను అదే స్ఫూర్తితో ప్రతి నాయకుడు కార్యకర్త కష్టపడి పని చేశారని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఊహకందని తీర్పు ఇవ్వనున్నారని తెలిపారు. పార్టీని, మల్లు రవిని ఆదరించిన ఓటరు దేవుళ్ళందరికీ శిరసు వంచి పాదాభివందనాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు సిపిఎం, సిపిఐ నాయకులు పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ సహకారం అందించి ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేశారని వారికి అభినందనలు తెలిపారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను నేరుగా గుడ్ మార్నింగ్ వనపర్తి పేరుతో ప్రతి ఇంటిని కలవడం సంతోషంగా ఉందన్నారు.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఏజెంట్లు కనిపించకుండా పోయారని, దాని వెనుక కారణం ఏంటి నియోజకవర్గంలో చేసిన అవినీతిని కాపాడుకోవడానికి బిజెపితో లోపాయికారి ఒప్పందం ఎందుకు కుదుర్చుకున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందే చెప్పినట్లు బిజెపి,బిఆర్ఎస్ పార్టీల మధ్య ఫెవికాల్ బంధం ఉందనే విషయం తేటతెల్లం అయిందన్నారు.

కాంట్రాక్టర్‌గా పనిచేసిన అనుభవంతో నియోజకవర్గంలో ఏ పనులు ఎంత నాణ్యతతో చేయాలో కూడా తెలుసు అన్నారు. తాను గతంలో చెప్పిన విధంగా మొదటి నుంచి తన వెంట నమ్మకంగా ఉన్న వారికే అన్ని పదవులు వరిస్తాయని, లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి తానే బీఫామ్ అందించి గెలిపించుకుంటానని అన్నారు.పూటకో మాట చెప్పే బ్యాచ్ తనకు తెలుసని, అలాంటివాళ్లు కుళ్లుకుంటూ ఉండాల్సిందే అన్నారు. అంతేకాకుండా జర్నలిస్టుల ప్లాట్ల తొలగింపు విషయంలో కూడా తన ప్రమేయం ఏమాత్రం లేదని, త్వరలో ఒక ప్రణాళిక బద్ధంగా రిపోర్ట్ తయారుచేసి అర్హత కలిగిన జర్నలిస్టులకు పక్కాగా ప్లాట్లు ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్,మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్ భాష నాయక్, ఖిల్లా ఘనపురం మండల నాయకులు, సాయి చరణ్ రెడ్డి, మైనార్టీ నాయకుడు రహీం, వహీద్ నాయకులు ఎల్ఐసి కృష్ణ, ఉమ్మల రాములు సత్యశిలారెడ్డి, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com